# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,229 | పేజీలు -12 | శుక్రవారం -19 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,




ఈ-కేబినెట్ విధానానికి

తెలంగాణ ప్రభుత్వం

## గ్రీన్ సిగ్నల్

- ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో అమలులో ఉన్న ఈ-కేబినెట్ విధానం
- ఈ విధానం కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్న వైనం
- ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించే వెసులుబాటు

“రాష్ట్రంలో ధాన్యం పండించే రైతులను కేంద్రంలోని

# భాజపా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోంది

## మేలుజాతి సన్నరకాలకు ప్రోత్సాహం

వ్యవసాయం లాభదాయకం కావాలి

- ★ మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో భట్టి
- ★ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోళ్లను తగ్గిస్తూ ఇబ్బంది పెడుతోంది
- ★ ఉపసంఘ సమావేశంలో మాట్లాడుతున్న భట్టి. చిత్రంలో తుమ్మల, ఉత్తమ్




హైదరాబాద్: వ్యవసాయం లాభదాయకం కావాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని.. పేదలు సన్నబియ్యం తినాలని.. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న 7 మేలుజాతి సన్న రకాల సాగును ప్రజాప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వీటిద్వారా వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత ముందుకు వెళుతుందని వివరించారు. సచివాలయంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానాకాలం సాగుపై భట్టి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపసంఘ సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మిగతా 2 లో

పాలనలో సాంకేతికతకు ప్రాధాన్యం..

## గూగుల్‌తో భాగస్వామ్యం

- తప్పులు జరగకుండా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి



- అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సిందే..




# కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతో రాజీపడే ప్రసక్తే లేదు

కేసీఆర్ తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తే...: కవిత సమాధానం ఏమంటే?

బీఆర్ఎస్ ఒక ముగిసిన అధ్యాయమని, ఆ పుస్తకాన్ని తాను మూసేశానని వ్యాఖ్య

జీవితంలో కొన్నిసార్లు పేజీలు తిప్పాలి, మరికొన్నిసార్లు పుస్తకాలనే మూసివేయాలి

హైదరాబాద్: తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావుతో గానీ, ఆ పార్టీతో గానీ తిరిగి కలిసే ప్రసక్తే లేదని మిగతా 2 లో

తెలంగాణలో ఈనెల 30న

# రైతు భరోసా నిధుల విడుదల

ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే బహిరంగ సభలో నిధులను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల

వానా కాలం సాగుకు సంబంధించిన ఈ నిధులను 10 రోజుల్లో జమ చేయాలి




హైదరాబాద్: రైతు భరోసా నిధులను ఈనెల 30న విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే బహిరంగ సభలో నిధులను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేయనున్నారు. వానా కాలం సాగుకు సంబంధించిన ఈ నిధులను 10 రోజుల్లో జమ చేయాలని నిర్ణయించారు. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు.

బంగాళాఖాతంలోకి పాకిస్థాన్ జలాంతర్గాములు..

## 1971 యుద్ధం తర్వాత ఇదే మొదటిసారి!

బంగాళాఖాతంలో వ్యూహాత్మక ఉనికి కోసం పాకిస్థాన్ నౌకాదళం సన్నాహాలు



చైనా నుంచి కొనుగోలు చేసిన సరికొత్త హ్యాంగర్ క్లాస్ జలాంతర్గామి కరాచీకి చేరిక

రహస్యంగా తిరిగేలా, ఎక్కువ కాలం నీటిలో ఉండేలా అత్యాధునిక సాంకేతికత

బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలతో సంబంధాలను వాడుకుంటూ భారత్‌కు సవాల్ విసిరే వ్యూహం

“తిట్టడం నాకూ తెలుసు. నాకు విజ్ఞత, సంస్కారం ఉన్నాయి

- నా ఎత్తుతో మీకేం పని? పిల్లల ముందు ముఖ్యమంత్రిగా మాట్లాడాల్సిన మాటలు కావవి’




- “తిట్టడం నాకూ తెలుసు. నాకు విజ్ఞత, సంస్కారం ఉన్నాయి

గ్లోబల్ సౌత్ గొంతుకగా

# భారత్‌కు గుర్తింపు

జీ7లో సభ్యత్వం లేదు.. అయినా భారత్‌కు రెడ్ కార్పెట్ ఎందుకు?

ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటి

చైనాకు చెక్ పెట్టగలిగే వ్యూహాత్మక భాగస్వామిగా భారత్‌కు గుర్తింపు

వాతావరణ లక్ష్యాల్లో కీలక పాత్ర

స్వతంత్ర విదేశాంగ విధానంతో ప్రత్యేకత

ఢిల్లీ: ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక, రాజకీయ నిర్ణయాలపై పశ్చిమ దేశాలదే పైచేయి ఉండేది. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. జీ7లో సభ్యదేశం కాకపోయినా.. భారత్‌కు ప్రతి ఏడాది ప్రత్యేక ఆహ్వానం అందడం వెనుక ఇదే కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రభావం పెరగడంతో జీ7 దేశాలు మిగతా 2 లో




తిరుపతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ..

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూ

74 కోర్సులతో 10 వేల మందికి పైగా విద్యార్థులకు ఉన్నత విద్య

- తిరుపతిలో జేఎస్ఎస్ మహావిద్యాపీఠం ఆఫ్-క్యాంపస్ ఏర్పాటు
- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం
- ప్రాజెక్టు ద్వారా 20 వేలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన



- ప్రతిష్ఠాత్మక నాక్ ఏం గుర్తింపు పొందిన జేఎస్ఎస్ విద్యాసంస్థ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా కొలువుదీరిన ప్రజాప్రభుత్వంలో విద్యా రంగం అభివృద్ధికి కీలక అడుగు పడింది. మిగతా 2 లో



‘ఇంటింటా యోగా’ నినాదంతో

## కార్యక్రమాలు చేపట్టాలి

యోగాంధ్ర-2026: రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది రిజిస్ట్రేషన్..

- సీఎం సమీక్షలో కీలక ఆదేశాలు
- యోగాంధ్ర-2026 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- జూన్ 21న జరిగే వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా రిజిస్ట్రేషన్లు
- విజయవాడలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం, యోగా గురు బాబా రామ్‌దేవ్

అమరావతి: అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘యోగాంధ్ర-2026’ కార్యక్రమ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి మిగతా 2 లో

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం

# సరికొత్త వ్యూహాంకి సిద్ధం

## పర్యావరణ రక్షణ కోసం ‘కోస్తా గ్రీన్ బెల్ట్’

- ★ తీర ప్రాంతాల్లో హరిత వలయాలు.. ‘కోస్తా గ్రీన్ బెల్ట్’పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సమీక్ష
- ★ గ్రీన్ జోన్స్ ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చన్న పవన్
- ★ స్థానిక ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని సూచన



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో స్పీడ్ పెంచింది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2 లో




## అనాథ పిల్లలకూ ‘తల్లికి వందనం’

మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

- పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- కేజీబీవీ హాస్టళ్లలో విద్యార్థినులందరికీ బంక్ బెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశం
- అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయానికి నిర్ణయం
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

శుక్రవారం -19- జూన్ - 2026

## రవీంద్రభారతిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు వి హెచ్ హనుమంతరావుకు ఘన సన్మానం




కుత్బుల్లాపూర్ జూన్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి)రవీంద్రభారతి లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగాప్రభుత్వసలహాదారువిహెచ్.హనుంతరావు, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి,వైస్ చైర్మన్ అల్లం భాస్కర్ లను ఘనంగా



సన్మానించారు కార్యక్రమంకి ముఖ్య అతిథిగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘానికి రెండు కోట్లు మంజూరు చేయిస్తానని మున్నూరు కాపు సంఘం బిల్డింగు త్వరగా కట్టించడానికి ప్రయత్నిస్తానని వారుహామీఇచ్చారు .రవీంద్రభారతిలోజరిగినకార్యక్రమానికిమున్నూరుకాపు ముద్దు బిడ్డలకుసన్మాన సభసందర్భంగాకల్లూరి హన్మంత్ రావు పటేల్, కల్లూరి హరికృష్ణ పటేల్ ల సౌజన్యంతో)అన్నప్రసాదం చేయడం జరిగిందికార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య,శ్యామ్ మోహన్, మున్నూరు కాపు, పురుషోత్తం రావ్, లక్ష్మణ్, కేవస్ ఆనందరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నేతలు తదితరులు పాల్గొని సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## యశోద ఆస్పత్రిలో అత్యంత క్లిష్టమైన క్యాన్సర్ రోగులకు చికిత్స

యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కారుమంచి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):వృద్ధులు, క్లిష్టమైన క్యాన్సర్ రోగుల చికిత్స కోసం భారతదేశంలోనే మొట్టమొదటి ఎంఆర్ - ఎల్ఐఎన్ఏసి ద్వారా 'హైపో ఆర్ట్' విధానాన్ని ప్రవేశపెట్టిన యశోద హాస్పిటల్స్ హైదరాబాద్, ఇండియా సరికొత్త విప్లవాత్మక సాంకేతికత హైపోఫ్రాక్షనేటెడ్ అడాప్టివ్ రేడియేషన్ థెరపీ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. వృద్ధులకు, ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్లిష్టమైన క్యాన్సర్ రోగులకు చికిత్స అందించడంలో ఈ అత్యాధునిక సాంకేతికతను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా యశోద హాస్పిటల్స్ ప్రవేశపెట్టింది. అనంతరం యశోద హాస్పిటల్స్ హనంకొండ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కారుమంచి మీడియాతో మాట్లాడుతూ వయస్సు పైబడటం లేదా ఇతర సంక్లిష్ట వైద్య చరిత్రలు ఉన్నప్పటికీ ఇప్పుడు క్యాన్సర్ కు సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని అన్నారు. గతంలో వృద్ధులలో లేదా ఇతర తీవ్రమైన అనారోగ్యాలు ఉన్నవారిలో ముదిరిన క్యాన్సర్ కణితులకు చికిత్స చేయడం చాలా సవాలుతో కూడుకున్నదిగా లేదని తెలిపారు. సాంప్రదాయ దీర్ఘకాలిక రేడియేషన్ విధానాల వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు (సైడ్ ఎఫెక్ట్స్) వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండేది తెలిపారు.ప్రస్తుతం క్లినికల్ ప్రాక్టీస్లోకి వచ్చిన ఈ ఐప్రోట్ ఆర్ట్ విధానం రోగులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోంది. దీని ద్వారా ప్రతి సెషన్లోనూ క్యాన్సర్ కణితిపై తక్కువ రోజుల్లోనే అత్యంత శక్తివంతమైన రేడియేషన్ మోతాదును అందించవచ్చు తెలిపారు. ఈ అధునాతన 'హైపో-ఆర్ట్' చికిత్సను సురక్షితంగా అందించడానికి డాక్టర్ కరుమంచి అత్యంత ఆధునికమైన ఎమ్మార్- ఎల్ఐఎన్ఏసి యంత్రాన్ని ఉపయోగిస్తున్నారు. ఈ సిస్టమ్ హై-ఫీల్డ్ ఎమ్మారై స్కానర్, లీనియర్ యాక్సిలరేటర్ల కలయికతో పనిచేస్తుందని తెలిపారు. గరిష్ట చికిత్సా ఫలితాలను పూర్తి రక్షణతో అందించడమే మా లక్ష్యం. ఈ హైఏఫ్రాక్షనేషన్ను భారతదేశపు మొట్టమొదటి ఎమ్మారై-గైడెడ్ అడాప్టివ్ విధానంతో జోడించడం ద్వారా, గతంలో సాధారణ చికిత్సలు తట్టుకోలేరని భావించిన వృద్ధులకు మరియు అడ్వాన్స్ స్టేజ్ క్యాన్సర్ రోగులకు కూడా మేము ఇప్పుడు విజయవంతంగా చికిత్స అందించి కొత్త ఆశలు కల్పిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కారుమంచి తెలిపారు.

## ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు...





హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ కడిపికొండ గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్స్, రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థానిక ప్రజలకు ఒక శాశ్వత వేదిక అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు తొలగనున్నాయని అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కడిపికొండ గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రతి డివిజన్ను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

## జూన్ 21న ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రంలో బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు ఉచిత వైద్య శిబిరం.

ఇంటర్ పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు కంప్యూటర్, కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం.

లోకల్ గైడ్. నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల , ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు 2026 జూన్ 21 మూడో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జబ్బులు ఉన్నవారు 2,3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు డాక్టర్ రాసిన స్లిప్పులు , పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారు. పదవ తరగతి, ఇంటర్ పాసైన విద్యార్థిని విద్యార్థులకు మా సంస్థ ఆధ్వర్యంలో లికంప్యూటర్, కరాటే శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ నేర్చుకోవాలన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.స్థలం: ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం,సిపిఎం కార్యాలయం వద్ద, బస్టాండ్ రోడ్, నల్లగొండ.ఇంకా ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9490098311, 9959342190, 9912249494 సంప్రదించగలరని కోరుతున్నాం.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నల్లగొండలో నిరసన దీక్షలు ప్రారంభం.



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పీఆర్సీ ద్వారా కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన దీక్షలను ప్రారంభించారు ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనాన్ని రూ.26 వేలుగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది గంటల ఒక పూట పని విధానం అమలు చేయాలని కోరారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ఇంటి స్థలం కలిగిన పేద మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి ప్రాధాన్యత



ఇవ్వాలని ఇవ్వాలని తదితర కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.దీక్షల అనంతరం కార్మికుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కు వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ కార్మికుల ఉద్యమానికి ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఉద్యోగులు ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్ పట్టణ సహాయ కార్యదర్శి బందుల లింగయ్య చిక్కుల రాములు దాసరి లక్ష్మమ్మ తీగల ఎల్లమ్మ శ్రావణ్ కుమార్ పాలడుగు వెంకటేశం సంద భాగ్యలక్ష్మి పేర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుల పర్యటనను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే నాయిని

ఎస్ఐఆర్ అవగాహన సదస్సుకు బిఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలి..

ఓట్ల సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా లేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంది...




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్18(లోకల్ గైడ్ న్యూస్):ఈ నెల 22వ తేదీన హనుమకొండలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్తో పాటు ఏఐసీసీ, టీపీసీసీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైందని, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడడం, అక్రమాలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించడం వంటి అంశాల్లో బీఎల్ఏల పాత్ర ఎంతో ముఖ్యమని చెప్పారు.ఈ నెల 22న జరగనున్న అవగాహన సదస్సుకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని బూత్లకు చెందిన బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు. సదస్సులో ఓట్ల సవరణ ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, బీఎల్ఏల బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.అలాగే ఈ నెల 25వ తేదీ నుంచి బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టనున్న నేపథ్యంలో, బీఎల్ఏలు కూడా వారితో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటిని సందర్శించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో నమోదు కావడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలు సక్రమంగా సవరించబడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని



సూచించారు.ఏఐసీసీ, టీపీసీసీ నాయకుల పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రతి ఓటు విలువను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,టీపీసీసీ జనరల్ సెక్రటరీ లు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఈ వి శ్రీనివాస్ రావు,టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు,కుచన రవళి,జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అరూరి సాంబయ్య, మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ దోపిడీని అరికట్టాలి-- ఏఐఎస్ఎఫ్

ఫీజుల దోపిడీ, పాఠ్యపుస్తకాలు-షూ-టై-బెల్ట్ దందాపై చర్యలు తీసుకోవాలి.




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్18(లోకల్ గైడ్ న్యూస్):ఓపి, షిఫ్టింగ్, గుర్తింపు లేని విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరపాలి.అనుమతి లేకుండా జిల్లా కేంద్రంలో నడిపిస్తున్న ప్రశాంత్ నగర్,శ్రీ చైతన్య ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలి.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలి.అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషాబోయిన సంతోష్ మాట్లాడుతూ, విద్య అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, విద్యను సామాజిక బాధ్యతగా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు నేడు కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూల విధానాలు అవలంబించడం వల్ల విద్య పూర్తిగా వ్యాపారంగా మారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లాలోని కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు, ముఖ్యంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించి ఓపి (రాఏఃబజుఖుఅఏం౹ావతీఎఆం౦ఆశీఅ), షిఫ్టింగ్ అనుమతులు, గుర్తింపు (=వఏశీస్త్రఅఙఆశీఅ) తదితర అంశాలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి స్నేహ నగర్, ప్రశాంత్ నగర్ బ్రాంచులకు ఎట్లాంటి అనుమతి స్పష్టంగా లేదు, విద్యా అధికారులు వెంటనే విచారణకు ఆదేశించాలని పూర్తిస్థాయి న్యాయవిచారణ చేసి వెంటనే స్నేహ నగర్, ప్రశాంత్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలను సీజ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.శ్రీ చైతన్య పాఠశాలలో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు షూట్, బెల్టు, ఉన్న ధరలకంటే రెండు రేట్లు మూడు రేట్లు పెంచి అమ్ముతూ తీవ్ర దూపిడికి పాల్పడుతున్నారని... వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, భద్రతతో ముడిపడిన విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్నాయా లేదా అనే అంశంపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఇటీవల కాలంలో తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల నియంత్రణ చట్టంపై పటిష్టమైన నిర్ణయం తీసుకొని అమలు చేస్తున్నారు, మన తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అమలు కాలేదని విమర్శించారు..ఇటీవల కాలంలో విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం, ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలపై కేసులు పెట్టి ఉద్యమాలను ఆపలేరని, సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, ప్రత్యేక కార్యక్రమాల ఫీజులు, రవాణా ఛార్జీలు, హాస్టల్ ఫీజులు వంటి అనేక రూపాల్లో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, యూనిఫార్ములు, షూస్, టై, బెల్టులు తదితర వస్తువులను నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకువస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఊట్కూరి ప్రణీత గౌడు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి వినయ్ లు మాట్లాడుతూ విద్యాసంస్థలు విద్య బోధనకు పరిమితం కాకుండా వాణిజ్య కేంద్రాలుగా మారడం దురదృష్టకరమని పేర్కొంటూ, ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యాసంస్థ ఫీజు నిర్మాణాన్ని బహిరంగంగా ప్రకటించే విధానం తీసుకురావాలని, ఫీజుల పెంపుపై పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు.మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక విద్యాసంస్థల్లో తాగునీటి సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్లు దయనీయంగా ఉండటం, తరగతి గదులు సరిపోకపోవడం, ఖాళీ అధ్యాపక పోస్టులు భర్తీ కాకపోవడం, ల్యాబ్లు మరియు లైబ్రరీలు నిర్లక్ష్యానికి గురవడం, హాస్టళ్లలో కనీస వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే విధానాలను పక్కనపెట్టి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని కోరారు. విద్యార్థులందరికీ నాణ్యమైన, ఉచిత,విద్య అందించడమే ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.యూనివర్సిటీ కార్యదర్శి బుజ్జి జ్యోతి మాట్లాడుతూజూనియర్ కళాశాలల్లో విద్యార్థులపై పెరుగుతున్న అకాడమిక్ ఒత్తిడి ఆందోళనకరమని పేర్కొన్నారు అసలు అనుమకొండ జిల్లా కేంద్ర అకాడమీలకు ప్రభుత్వ నుండి ప్రత్యేకమైన పర్మిషన్ లేదని, ర్యాంకులు, మార్కుల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత తగ్గిపోతోందని విమర్శించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఏ

### ఐఎస్ఎఫ్ ప్రధాన డిమాండ్లు:

ఓపి, షిఫ్టింగ్, గుర్తింపు తదితర అనుమతులపై అన్ని విద్యాసంస్థల్లో సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రశాంత్ నగర్, స్నేహ నగర్ అనుమతి లేని పాఠశాలలపై వెంటనే సీజ్ చేయాలి.ఫీజుల దోపిడీని అరికట్టి పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.పాఠ్యపుస్తకాలు, షూస్, టైలు, బెల్టులు, యూనిఫార్ముల పేరుతో జరుగుతున్న బలవంతపు వాణిజ్య దందాను నిలిపివేయాలి.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.జూనియర్ కళాశాలల్లో విద్యార్థులపై అకాడమిక్ ఒత్తిడిని తగ్గించే చర్యలు చేపట్టాలి.విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను నిలిపివేసి సమాన విద్యా విధానాన్ని అమలు చేయాలి.విద్యార్థి నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత గౌడ్, భాష బోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, శ్రీపతి వినయ్, యూనివర్సిటీ కార్యదర్శి బొజ్జు జ్యోతి, జిల్లా సమితి సభ్యులు కందగట్ల అజయ్, మహేష్ చరణ్ పాల్గొన్నారు. విప్లవ అభినందనలతో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి. భాషబోయిన సంతోష్ సెల్:- 8106551545... తెలియజేశారు.

## నిరుద్యోగుల గొంతుకను అణగదొక్కే ప్రయత్నం ఖండనీయం

బీఆర్ఎస్వీ అధ్యక్షులు శీలం శ్రీకాంత్



(లోకల్ గైడ్ షాద్ నగర్ )నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులపై ప్రభుత్వం నిర్బంధాలు, అక్రమ అరెస్టులకు పాల్పడడం తీవ్రంగా ఖండించదగిన విషయం. నిరుద్యోగులకు మద్దతుగా "5000 కాదు -- 20000 ఉద్యోగాలు భర్తీ చేయాలి" అంటూ చేపట్టిన నిరసన కార్యక్రమం నేపథ్యంలో షాద్నగర్ బీఆర్ఎస్వీ అధ్యక్షులు శీలం శ్రీకాంత్, నియోజకవర్గ యువజన నాయకులు గుండు అశోక్, బీఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి తమగొండ రాజశేఖర్లను ఈ రోజు ఉదయం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ తాలూకా అధ్యక్షులు శీలం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు. నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం స్పందించాలని కోరారు. నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు... నిరుద్యోగుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మేధావులు ప్రధానికి అండగా నిలవాలి నాగురావు నామాజీ



నారాయణపేట జూన్ 18 :ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ సుపరిపాలన మరింత ముందుకు సాగేందుకు భారత్ విశ్వగురుగా నిలిచేందుకు మేధావులు అండగా నిలవాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు,సంపర్క్ అభియాన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగురావు నామాజీ కోరారు.ప్రధాని నరేంద్రమోడీ 12 యెండ్ల సుపరిపాలన పుర్తి చెసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమెరకు గురువారం నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో సమాజ ప్రతిష్ఠిత వ్యక్తుల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భగంగా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ సందర్బంగా గ్రామ మాజీ సర్పంచ్ కోట్ల జగన్ మోహన్ రెడ్డి,రిటైర్డ్ ఉపాద్యాయులు గోపాల్గౌడ్,నిజలింగప్ప,ప్రస్తుత సర్పంచ్ సంగీత రాములు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ గురించి, కేంద్ర ప్రభు త్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిం చారు. అన్ని రాష్ట్రాలు సమానమనీ,అన్ని మతాలు సమానమని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ముందు కుతీసుకెళుతున్నారని అన్నారు.దేశ హితం కోసం దేశాన్ని విశ్వ గురుగా నిలబె ట్టేందుకు ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ బి.కిష్టప్ప,ఉప సర్పంచ్ లక్ష్మణ్ ,బిజెపి నాయకులు ఆర్ .సూర్యకాంత్, బిజెపి గ్రామ అధ్యక్షుడు వడ్ల గోవిందు, మిడియా కన్వినార్ కిరణ్ పాల్గొన్నారు.



## పేటలో కొనసాగుతున్న న్యాయవాదుల కోర్టు విధులు బహిష్కరణ



నారాయణపేట జూన్ 18: మహబూబ్ నగర్ లో న్యాయవాది వి.నరేందర్ నాయక్ పై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కోర్టు విధులను న్యాయవాదులు బహిష్క రించారు.వరుసగా మంగ ళవారం నుంచి విధులను మూడోరోజు గురువారం కొనసాగించారు.ప్రభుత్వం న్యాయ వాదుల పరిరక్షణ చట్టం తీసుకువచ్చినప్పటికీ మహ బూబ్ నగర్ రూరల్ ఎస్సై న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడం చట్టాన్ని ఉల్లంఘించడమే నని పేర్కొ న్నారు.అక్రమ కేసు ఎత్తివే యాలని డిమాండ్ చేస్తూ కోర్టు విధులను న్యాయవా దులు బహిష్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు దామో దర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీని యర్,జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ దుబ్బాకలో అడ్మిషన్ల గడువు జూన్ 30 వరకు పొడిగింపు

### పదో తరగతి ఉత్తీర్ణులకు సువర్ణావకాశం

### ఆసక్తి గల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి




లోకల్ గైడ్ దుబ్బాక, జూన్ 18:ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ దుబ్బాకలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత ప్రవేశాల కోసం దరఖాస్తుల సమర్పణ గడువును జూన్ 30, 2026 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ జి. కనకయ్య తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు ఆసక్తి ఉన్న ట్రేడ్లలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందేందుకు ఐటీఐ విద్య ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు (ఎస్ఎస్సీ మెమో, టీసీ, స్టడీ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు)తో ఙఙఙ.ఉ్ట్.వత్రీఖఅన్టుఖఋ.్ౖరశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా జూన్ 30 లోపు తమ సొంత మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాల కోసం 6303377034, 8897667394 నంబర్లను సంప్రదించాలని, ఆసక్తి గల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసమే జిల్లా స్థాయి సమావేశం.

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...




వనపర్తి లోకల్ గైడ్ జూన్ 18:( అంబటి స్వామి ప్రతినిధి). గణప సముద్రం రిజర్వాయర్ భూ సేకరణకు సంబంధించి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసమే జిల్లా స్థాయి చర్చల కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, రైతుల విన్నపాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు . గురువారం కలెక్టరేట్ లో ని సమావేశ మందిరంలో గణప సముద్రం రిజర్వాయర్ భూ సేకరణ అంశంపై సంబంధిత గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి చర్చల కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి రిజర్వాయర్ పరిధిలోని 164 ఎకరాల భూముల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు భూ సేకరణ అంశానికి సంబంధించి తమ అభిప్రాయాలను అధికారుల ముందు వెల్లడించారు. గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో సేకరించనున్న 164 ఎకరాలకు సంబంధించి భూములు చాలా విలువైనవని, ఈ భూములు తమ గ్రామ రైతులకు ఎంతో ముఖ్యమని, విలువైన పంటలు పండుతాయని తమ గోడును ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఈ భూములపై పూర్తిస్థాయిలో స్టడీ చేసి పరిహారం విషయంలో రైతులకు న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. తామంతా కేవలం వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే తమకు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంటలు పండక వలసలు వెళ్లిన పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు కొంత నీటి సౌకర్యం ఏర్పడి పంటలు బాగా పండుతున్నాయని, ఈ సమయంలో భూసేకరణ పేరుతో తమకు అన్యాయం చేయవద్దని కోరారు. ప్రభుత్వం తమకు ఎకరానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రూ.12.50 లక్షలు కాకుండా, పెద్ద మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గణపసముద్రం రిజర్వాయర్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోనున్న రైతుల అభిప్రాయ సేకరణ కోసమే ఈ జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో మార్కెట్ రేట్ల కు అనుగుణంగా ధరను నిర్ణయిస్తుందని తెలిపారు. రైతులు ఎవరూ కంగారు పడవద్దని, రైతులకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం తరఫున తాము ఎప్పుడు ప్రయత్నిస్తామని తెలిపారు. సాటిల్ బండ్ విషయంలో సీఈ ల కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఎంత ఇవ్వవచ్చు అనేది త్వరలోనే నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే గ్రామానికి అధికారులు వచ్చి పరిహారం గురించి చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. రైతుల విన్నపాన్ని ప్రభుత్వానికి నివేదించి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నాయకులు సాయి చరణ్ రెడ్డి, సర్పంచి, నీటిపారుదల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, ఇతర రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి... కమీషనర్, ఆర్‌డఆర్, ఇర్రిగేషన్ భూసేకరణ శివకుమార్

### జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై జిల్లా కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్షించిన కమిషనర్

ఖమ్మం, జూన్- 18:లోకల్ గైడ్ :జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్‌డఆర్, ఇర్రిగేషన్ భూసేకరణ కమీషనర్ కె. శివకుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిపై ప్రాజెక్టుల వారిగా సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో ఉన్న పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమీక్ష సందర్భంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మున్నేరు--పాలేరు లింక్ కాలువతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ కోర్టు కేసులు మరియు సర్వే పనుల స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అవార్డుల జారీ, చెల్లింపుల ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను



వెంటనే గుర్తించి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమీషనర్ తెలిపారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్రమం తప్పకుండా పురోగతిని సమీక్షించాలని కమిషనర్ అన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలో పురోగతిలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. జవహర్ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి 11 గ్రామాల్లో 193.15 ఎకరాల భూసేకరణ అవార్డ్ దశలో ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి 14వ ప్యాకేజి క్రింద 650.22 ఎకరాల భూ సేకరణ లో 623.02 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసినట్లు కలెక్టర్ అన్నారు. 15వ ప్యాకేజీకి సంబంధించి 198.13 ఎకరాల భూసేకరణ కు గాను అవార్డ్ పాస్ చేసి, భూనిర్వాసితులకు పరిహారం చెల్లించామన్నారు. ప్యాకేజి16 కు సంబంధించి 820.12 ఎకరాలకు గాను అవార్డ్ పాస్ చేసినట్లు, 796.13 ఎకరాలకు పరిహారం చెల్లింపులు పూర్తి చేసి స్వాధీనం చేసుకున్నట్లు, మిగతా భూమికి పరిహారం ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్నట్లు తెలిపారు. ప్యాకేజి 6, 2, 1 లకు సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్



యాదవ్, ఇర్రిగేషన్ సిఈ లు ఎం. వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, ఇర్రిగేషన్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుల పర్యటనను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే నాయిని

### ఎస్ఐఆర్ అవగాహన సదస్సుకు బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలి..

### ఓట్ల సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా లేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంది...




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్18(లోకల్ గైడ్ న్యూస్):ఈ నెల 22వ తేదీన హనుమకొండలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఏఐసీసీ, టీపీసీసీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైందని, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడడం, అక్రమాలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించడం వంటి అంశాల్లో బీఎల్ఏల పాత్ర ఎంతో ముఖ్యమని చెప్పారు.ఈ నెల 22న జరగనున్న అవగాహన సదస్సుకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని బూత్‌లకు చెందిన బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు. సదస్సులో ఓట్ల సవరణ ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, బీఎల్ఏల బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.అలాగే ఈ నెల 25వ తేదీ నుంచి బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టనున్న నేపథ్యంలో, బీఎల్ఏలు కూడా వారితో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటిని సందర్శించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో నమోదు కావడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలు సక్రమంగా సవరించబడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఏఐసీసీ, టీపీసీసీ నాయకుల పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రతి ఓటు విలువను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,టీపీసీసీ జనరల్ సెక్రటరీ లు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఈ వి శ్రీనివాస్ రావు,టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు,కుచన రవళి,జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అరూరి సాంబయ్య, మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ సత్యనారాయణ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్18(లోకల్ గైడ్ న్యూస్):ఈ మధ్యకాలంలో గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసిన జర్నలిస్ట్ పాల్వంచ సత్యనారాయణను నర్సంపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కౌన్సిలర్లు పరామర్శించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యనారాయణ పై దాడి అమానుషమైన చర్యని దాడి చేసిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయకుమార్, ముత్తినేని వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఖమ్మం...




లోకల్ గైడ్' ఖమ్మం ఎరువులు, విత్తనాల దుకాణాలపై పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు...నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: అధికారులురైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సత్తుపల్లి పట్టణంలో గురువారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి, వ్యవసాయ శాఖ ఇంచార్జి ఏవో సుజాత ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను, నవతా ట్రాన్స్‌పోర్ట్ ను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 18:(అంబటి స్వామి ప్రతినిధి). అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న “నషా ముక్త్ భారత్ సప్తాహ్” కార్యక్రమాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సమాజాన్ని నషా రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, డీసీపీఓ ఎం. రాంబాబు, జిల్లా బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారులు (సీడీపీఓలు), డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ కో-ఆర్డినేటర్ వెంకట్ రెడ్డి మరియు వారి బృందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. వర్షాకాలంలో నీటి ద్వారా ప్రభలే డయేరియా నీళ్ల విరోచనాలు, నీటి నిల్వచే ఉత్పత్తి అయ్యే దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ అన్నారు. నేడు జిల్లా కార్యాలయంలోమెడికల్ ఆఫీసర్లకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మెడికల్ ఆఫీసర్లకు సూచనలు అందజేసినారు. మెడికల్ ఆఫీసర్లు , సిబ్బంది అందరూ విధిగా విధులకు హాజరై ముఖ హాజరుతో సమయపాలన పాటించాలన్నారు. ఆరోగ్య ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆరోగ్య కార్యక్రమాలపై మరియు నీళ్ల విరోచనాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఓ.ఆర్.ఎస్ నిల్వలు, వాడే విధానము ఉపయోగముపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ పద్మ ఈనెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రణాళిక మరియు అమలుపై వైద్యాధికారులకు వివరించారు. తమ పరిధిలోని ఐదు సంవత్సరములలో పిల్లలందరికీ తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయాలన్నారు. సిబ్బంది అందరికీ శిక్షణా మరియు పల్సపోలియోపై అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ కేవీఎన్ కృష్ణకుమారి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో కల్పించే ఆరోగ్య వసతులు మరియు నిర్వహణపై వివరించినారు. డాక్టర్ నగేష్ ఇన్చార్జి బిల్లా మలేరియా అధికారి దోమల ఉత్పత్తి దోమల ద్వారా వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించినారు. డాక్టర్ శంకర్ కుష్టు వ్యాది నివారణ అధికారి వ్యాధి వ్యాప్తి నివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డిపిఓ జి .విష్ణు, శిశు సంక్షేమ అధికారి డాక్టర్ దీప మాత,అందరూ జిల్లా ప్రోగ్రాం అధికారులు మెడికల్ ఆఫీసర్లు పాల్గొనినారు.

## అన్నం సేవా ఫౌండేషన్ ఆశ్రయితులకు

## ఆధార్ నమోదు గుర్తింపు, గౌరవప్రద జీవనానికి కొత్త ఆశలు



లోకల్ గైడ్' ఖమ్మంనిరాశ్రయులు, అనాథలు మరియు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తున్న అన్నం సేవా ఫౌండేషన్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం ఆశ్రయితుల జీవితాల్లో కొత్త ఆశలను నింపింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, అలాగే కొందరికి కుటుంబాలతో పునరేకీకరణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సభ్య కార్యదర్శి శ్రీ పంచాక్షరి గారి ఆదేశాలు, జిల్లా న్యాయ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు (ఇన్‌చార్జ్), జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జి.వి. మహేష్ నాథ్ గారి మార్గదర్శకత్వంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస గారు అన్నం సేవా ఫౌండేషన్‌ను సందర్శించి ఆశ్రయితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.ఆశ్రయితులలో చాలామందికి గుర్తింపు పత్రాలు లేకపోవడం వల్ల సంక్షేమ సేవలు, ఇతర ప్రయోజనాలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించిన జిల్లా న్యాయ సేవా సంస్థ, జిల్లా యంత్రాంగం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఆశ్రమంలోనే ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.జిల్లా కలెక్టరేట్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక శిబిరం నిర్వహణకు సహకరించారు. శిబిరంలో ఆశ్రయితుల బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసి ఆధార్ నమోదు ప్రక్రియ చేపట్టారు.ఇప్పటికే గతంలో ఆధార్ పొందిన వారి వివరాలు గుర్తించబడితే వాటిని తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోనున్నారు. అటువంటి వివరాలు లభించిన పక్షంలో వారి అసలు గుర్తింపును నిర్ధారించి కుటుంబ సభ్యులను గుర్తించే అవకాశం ఉంటుంది. కుటుంబ వివరాలు లభించిన వారికి పునరేకీకరణ దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వివరాలు లభించని వారికి కొత్త ఆధార్ కార్డులు జారీ చేయనున్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస గారు మాట్లాడుతూ, "గుర్తింపు పత్రం అనేది కేవలం ఒక కార్డు మాత్రమే కాదు. సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తులకు అది గౌరవప్రదమైన జీవనం, సంక్షేమ సేవలు మరియు న్యాయ పరిరక్షణకు ద్వారంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.ఆధార్ నమోదు పూర్తయిన అనంతరం జాతీయ న్యాయ సేవా సంస్థ (చీూూూూ) అమలు చేస్తున్న నిరాశ్రయులు, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు, సామాజికంగా విస్మరించబడిన వర్గాలు మరియు పేదరికంలో జీవిస్తున్న వారికి సంబంధించిన వివిధ న్యాయ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశ్రయితులకు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో గౌరవప్రదంగా జీవించే హక్కు కూడా అంతర్భాగమేనని, సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు గుర్తింపు, న్యాయ సహాయం మరియు సంక్షేమ అవకాశాలు చేరేలా చూడటం న్యాయ సేవా సంస్థల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.ఏళ్ల తరబడి గుర్తింపు పత్రాలు లేకుండా, కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియని పరిస్థితుల్లో జీవిస్తున్న పలువురు ఆశ్రయితులకు ఈ ఆధార్ నమోదు శిబిరం కొత్త ఆశాకిరణంగా మారింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, కుటుంబాలతో తిరిగి కలిసే అవకాశాలకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేయనుంది.

## నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ



లోకల్ గైడ్' ఖమ్మం' వేగవంతం చేయాలి... కమీషనర్, ఆర్‌డఆర్, ఇర్రిగేషన్ భూసేకరణ శివకుమార్

జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై జిల్లా కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్షించిన కమిషనర్ఖమ్మం, జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్‌డఆర్, ఇర్రిగేషన్ భూసేకరణ కమీషనర్ కె. శివకుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిపై ప్రాజెక్టుల వారిగా సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో ఉన్న పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమీక్ష సందర్భంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మున్నేరు--పాలేరు లింక్ కాలువతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ కోర్టు కేసులు మరియు సర్వే పనుల స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అవార్డుల జారీ, చెల్లింపుల ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమీషనర్ తెలిపారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్రమం తప్పకుండా పురోగతిని సమీక్షించాలని కమిషనర్ అన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలో పురోగతిలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. జవహర్ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి 11 గ్రామాల్లో 193.15 ఎకరాల భూసేకరణ అవార్డ్ దశలో ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి 14వ ప్యాకేజి క్రింద 650.22 ఎకరాల భూ సేకరణ లో 623.02 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసినట్లు కలెక్టర్ అన్నారు. 15వ ప్యాకేజీకి సంబంధించి 198.13 ఎకరాల భూసేకరణ కు గాను అవార్డ్ పాస్ చేసి, భూనిర్వాసితులకు పరిహారం చెల్లించామన్నారు. ప్యాకేజి16 కు సంబంధించి 820.12 ఎకరాలకు గాను అవార్డ్ పాస్ చేసినట్లు, 796.13 ఎకరాలకు పరిహారం చెల్లింపులు పూర్తి చేసి స్వాధీనం చేసుకున్నట్లు, మిగతా భూమికి పరిహారం ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్నట్లు తెలిపారు. ప్యాకేజి 6, 2, 1 లకు సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇర్రిగేషన్ సిఈ లు ఎం. వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, ఇర్రిగేషన్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి పెద్ద మనసు చాటుకున్న మంత్రి పొంగులేటి





లోకల్ గైడ్' ఖమ్మం.. ఖమ్మం రూరల్‌లో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం! రూరల్ మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో మే 1 నుంచి మే 31 వరకు మరణించిన బాధిత కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సహాయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం బాధిత కుటుంబాలకు కొంత ఊరటనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ ఖమ్మం మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, జిల్లా నాయకుడు బండి జగదీష్ , మాజీ సర్పంచ్‌లు, ప్రస్తుత సర్పంచ్‌లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై బాధిత కుటుంబాలకు తమ సంఘీభావం తెలిపారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు

తప్పిదాలకు తావులేకుండా చిత్తశుద్ధితో నిర్వహించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 18 : పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్ సర్వేను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో గురువారం నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎస్.ఐ.ఆర్ సర్వే నిర్వహణ తీరుతెన్నులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే ఎలా చేయాలి, ఏయే అంశాలను పరిశీలించాలి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పాటించాల్సిన పద్ధతులపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి కీలక అంశాలను వివరిస్తూ బీ.ఎల్.ఓలకు దిశానిర్దేశం చేశారు.ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఓ లు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు మ్యాపింగ్ ను పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహణలో పాల్గొంటున్న బీ.ఎల్.ఓలకు సర్వే కాలంలో నెల రోజుల పాటు వారివారి శాఖలకు సంబంధించిన దైనందిన విధుల నుండి మినహాయింపు కల్పించారని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎస్.ఐ.ఆర్ పైనే పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరిస్తూ, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్ళారా, మృతి చెందారా, రెండు చోట్ల పేర్లు ఉన్నాయా అనే అంశాలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే వివరాల ఆధారంగానే ఓటరు జాబితాను రూపొందించనున్న దృష్ట్యా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే జరపాలని హితవు పలికారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర వి.ఐ.పీల మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టీ.పీని ఇతరులకు తెలుపకుడదని, ఇలా చేయడం నేరంగా పరిగణించబడుతుందని జాగ్రత్తలు సూచించారు. ప్రతి ఓటరుకు రెండు చొప్పున ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని, వాటిని ఓటరు సరైన విధంగా పూరించారా అన్నది పరిశీలించాలని అన్నారు. పూరించిన ఒక ఫారంను తీసుకుని, మరో ఫారంను ఓటరుకు ఎక్ నాలెడ్జ్ రూపంలో అందించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రీ-మ్యాపింగ్ చేసుకున్న ఓటర్లకు సంబంధించి కూడా ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటే, వాటిని సరి చేయవచ్చని తెలిపారు. ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగి ఉండేలా చూడాలన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తవుతున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడుతుందని, ఈ మేరకు కొత్త ఓటర్లు ఉంటే ఫారం-6 తో పాటు ధృవీకరణ పత్రం తీసుకోవాలని తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలలో ఉంటున్న వారి ఎన్యుమరేషన్ ఫారంపై వారి కుటుంబ పెద్ద సంతకం తీసుకోవచ్చని సూచించారు. 01 జూలై 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు



సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. 01 జూలై 1987 నుంచి 02 డిసెంబర్ 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి, తాతయ్య లేదా నానమ్మ ఎవరిదైనా ఒకరి ధ్రువపత్రం సమర్పించాలని, 02 డిసెంబర్ 2004 తర్వాత జన్మించిన వారు స్వీయ ధృవీకరణతో పాటు తల్లిదండ్రులు ఇద్దరి ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, ముసాయిదా జాబితా అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, దరఖాస్తులను పరిష్కరించి, అక్టోబర్ 01న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో బీ.ఎల్.ఓల కృషితో జిల్లాలోనే అత్యధికంగా ప్రీ-మ్యాపింగ్ 93.5 శాతం జరిగిందని, ప్రస్తుత చివరి దశలో ఇదేవిధమైన కృషిని కొనసాగిస్తూ వంద శాతం మ్యాపింగ్ జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. షెడ్యూల్ మేరకు నిర్ణీత గడువు లోపు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పక్కాగా పూర్తయ్యేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలకు సూచించారు. శిక్షణా తరగతులలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్‌ఓలు, బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## జూన్ 20న జాతీయ లోక్ అదాలత్ -- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి సువర్ణావకాశం -- సమయం, డబ్బు ఆదా చేసుకోవాలని సూచన



లోకల్ గైడ్ సిద్ధిపేట, జూన్ 18:జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ సూచించారు. చిన్న చిన్న కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన వివాదాలు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్, చెక్ బౌన్స్ తదితర రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి ఇది మంచి అవకాశమని తెలిపారు.సంబంధిత కేసుల్లోని నిందితులు, ఫిర్యాదుదారులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి పరస్పర అంగీకారంతో రాజీకి రావచ్చని పేర్కొన్నారు. చిన్న చిన్న వివాదాలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని సూచించారు.జుడీషియల్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందడంతో పాటు కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి లోకల్ గైడ్ జూన్ 18 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం గర్గుల్ గ్రామంలో భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారులు శ్రీమతి రావుల పెద్ద ఎల్లమ్మ, శ్రీ భిక్షపతి, శ్రీమతి దానబోయిన జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కలెక్టర్ శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న గృహ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసుకునేలా అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు జిల్లాలో మొదటిసారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న తమకు సొంత ఇంటి కల నెరవేరిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి , జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, హిమబిందు, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, సర్పంచ్ దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యోగ విన్యాసాల పోటీలు



నిజామాబాదు, జిల్లా ప్రతినిధి, జూన్ -18: 12 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ0 ను పురస్కరించుకొని గురువారం నిజామాబాదు పట్టణం సుభాష్ నగర్ లోని దయానంద యోగ కేంద్రం లో యోగ విన్యాసాల పోటీలు నిర్వహించారు. యోగ ఆయుష్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ జె. గంగా దాస్ నేతృత్వం వహించారు. విన్యాసాల పోటీలలో గెలుపొందిన వారికీ ఆదివారం రోజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందచేస్తామని తెలిపారు.జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు యోగ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండి యోగ సాధన చేస్తూ విన్యాసాల పోటీలలో పాల్గొని ప్రతిభ చూపాలని చక్కని ఆరోగ్యానికి యోగ తో మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా యోగ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రాంచందర్, జిల్లా యూత్ ఆఫీసర్ రమేష్ , ఆయుష్ వైద్యులు డాక్టర్ శ్రీవాణి, వెంకటేష్, తిరుపతి, ఆయుష్ డీపీఎం వందన, ఆయుష్ ఫార్మా సిస్ట్ లు ఆయుష్ పురుషోత్తం, ఉమప్రసాద్, యోగ గురువులు సంగీత, శ్రీనివాస్ ,ఆయుష్ స్టాఫ్,విద్యార్థి, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలి: కలెక్టర్ కె. హైమావతి

ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతం చేయాలి -- మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశం




లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 18:జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఉద్యానవన, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రోగ్రెస్--2026-27 సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మండల స్థాయి అధికారులు, టీజీ ఆయిల్‌ఫెడ్ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు.మెటీరియల్ కాంపోనెంట్‌కు సంబంధించిన ప్రక్రియలను త్వరగా పూర్తి చేసి క్షేత్రస్థాయిలో పనులను వెంటనే ప్రారంభించాలని, ప్రతి వారం పురోగతిని సమీక్షిస్తూ నెలాఖరులోగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. భూముల క్లీనింగ్, పిట్ మార్కింగ్, పిట్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఆయిల్ పామ్‌తో పాటు పండ్లు, పూలు, కూరగాయల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని, ఆర్గానిక్ మరియు సీజనల్ పంటల సాగు ద్వారా రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా అవగాహన కల్పించాలని అన్నారు. సహజసిద్ధమైన ఆహార ఉత్పత్తుల పెంపకానికి అవసరమైన మొక్కల పెంపకాన్ని కూడా ప్రోత్సహించాలని సూచించారు.ఆయిల్ పామ్‌తో పాటు ఇతర పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతును ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయాలని, సీఎస్ఈల సహకారంతో ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ లేకపోవడం వల్ల రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను కోల్పోయినా లేదా అర్హత లేని వారికి లబ్ధి అందినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు.సీడ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న విత్తనాల నిల్వల వివరాలను ప్రజాప్రతినిధులకు కూడా అందుబాటులో ఉంచాలని తెలిపారు.సమావేశం ముగింపులో దూల్మిట్ట, ఆకారం, బక్రీచెప్యాల, నంగునూరు, చిట్టాపూర్ గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, టీజీ ఆయిల్‌ఫెడ్ ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా “డయల్ యువర్ ఎమ్మెల్యే” కార్యక్రమం




లోకల్ గైడ్ ఖమ్మం – ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్‌సత్తుపల్లి, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు గురువారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఔఎ2చీవఝ ఆధ్వర్యంలో నిర్వహించిన “డయల్ యువర్ ఎమ్మెల్యే” కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఫోన్ ద్వారా నేరుగా ఎమ్మెల్యే గారితో మాట్లాడి తమ సమస్యలు, అభ్యర్థనలు, అభివృద్ధి అవసరాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, ఇండ్ల పట్టాలు, రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు, గృహ నిర్మాణాలు, విద్యా మరియు వైద్య రంగాలకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే ఓర్పుగా విని, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించగా, మరికొన్ని అంశాలపై పూర్తి వివరాలు సేకరించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ‘ పేర్కొన్నారు. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. “డయల్ యువర్ ఎమ్మెల్యే” కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుండి విశేష స్పందన లభించగా, ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకునే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పలువురు అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా పాలనకు ఇది నిదర్శనమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యే వేదికలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.

## సిద్దిపేటలో జూన్ 20న జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన యువతకు శిక్షణతో పాటు ఉద్యోగాలు**

లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 18:సిద్దిపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధికల్పన శాఖ ఆధ్వర్యంలో జూన్ 20న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి డా. ఎం. ప్రియాంక తెలిపారు. ఈ జాబ్ మేళా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిద్దిపేటలోని కోటిలింగాల సమీపంలోని సెట్విన్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఐటీఐ, డిప్లొమా లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ అందించిన అనంతరం హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లాల్లోని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని కోరారు. జాబ్ మేళాలో పలు సంస్థలు, కంపెనీలు పాల్గొననున్నాయని, అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటాతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత సంస్థల ప్రతినిధులను సంప్రదించవచ్చని తెలిపారు.

## వైరా పోలీస్ స్టేషన్ ఖమ్మం...



లోకల్ గైడ్’ ఖమ్మంరైతుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏవో మంజూమ్ ఖాన్, వైరా ఎస్సై రామారావు తెలిపారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడానికి వ్యవసాయ, పోలీస్ శాఖలు సంయుక్తంగా వైరా లోని తాడిపూడి లో ముమ్మర తనిఖీలు చెప్పట్టారు. విత్తన దుకాణాలు, గోదాములు, రవాణా కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, రైతుల కష్టార్జిత సంపాదనను దోచుకునే నకిలీ వ్యాపారులపై పోలీస్, వ్యవసాయ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. వైరా పరిసర ప్రాంతాల రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఏడిఏ పరిణశ్రీ పాల్గొన్నారు.

## పాలమూరురూరల్ పోలీస్ స్టేషన్ సి ఐ ని సస్పెండ్ చేయాలి.

-రఘువీర్ యాదవ్



నారాయణపేట జూన్ 18: మూడు రోజులుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి మహబూబ్నగర్ స్థానిక న్యాయవాది గాంధీ నాయక్ పట్ల చట్ట విరుద్ధంగా కోర్టు ముందస్తు అనుమతి లేకుండా కేసు బుక్ చేసి వేధింపులకు గురి చేస్తున్న మహబూబ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ గాంధీనీ వెంటనే సస్పెండ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ స్థానిక యువ న్యాయవాది నరేందర్ నాయక్ కు న్యాయం చేయాలనిఅన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరంతర ఉద్యమాలు చేసి సాధించుకున్న అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లోకి జూన్ 1 నుండి వచ్చిన 20 రోజుల లోగానే చట్టాన్ని చట్టపు నియమాలను తుంగలో తొక్కి కోర్టు అనుమతి లేకుండానే మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువ న్యాయవాదికి వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ ఇష్యూ చేసి న్యాయవాదినీ మానసిక సంక్షోభానికి గురి చేశారని అన్నారు. సిఐ గాంధీనీ వెంటనే సస్పెండ్ చేసి ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపించి అందుకు కారకులైన అతని సబర్డినేట్ ఎస్సై లపై కూడా చట్టపర మైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు సంకల్పం తీసుకుందాం

### కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట జూన్ 18: లోకల్ గైడ్’ నారాయణ పేటను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నేటి నుంచి సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. జిల్లా అంటే అందమైన రోడ్లు, సుందరమైన భవనాలే కాదని, జిల్లాలో అక్షరాస్య త, బాలల హక్కులు, మహి ళా చట్టాలు, సంపూర్ణంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్స్ లో జిల్లా మహిళాభివృద్ధి – శిశు సంక్షేమ సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం 2006 , లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం 2012 పై నారాయణ పేట ఐ సీ డీ ఎస్ ప్రాజెక్టు పరిధిలోని బాలల సంరక్షణ కమిటీ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథు లుగా జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ నా భవిష్యత్తు నా సంకల్పం అనే నినాదంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం సాదారణమైనది కాదని, ఇక నుంచి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగు తాయని చెప్పారు. ఈ కార్య క్రమం ద్వారా మనం వేసే ప్రతీ అడుగు ఆడపిల్లందరూ చదువుకోవాలని, పెళ్ళీడు వచ్చాకే వివాహం చేసుకు నేలా క్షేత్ర స్థాయిలో అవ గాహన కల్పించడమే అని ఆమె స్పష్టం చేశారు. బాల్య వివాహాలు ఎక్కువ జరిగే జిల్లాగా మన జిల్లాకు పేరుం దని, మనం సంకల్పించు కుంటే ఆ పేరును చెరిపే యవచ్చని అన్నారు. ఒక ప్పుడు వితంతుల పెళ్లిళ్లు ఆశ్చర్యం కలిగించేలా ఉండే వని, కానీ ఇప్పుడు సాధార ణం అయ్యాయని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన వాళ్లం దరూ బాల్య వివాహాలను నిరోధించే అధికారం ఉన్న వాళ్లే నని, న్యాయ, చట్ట పరంగా ప్రోహిబిషన్ అధికా రులు అని అన్నారు. బాల్య వివాహాలను జరగక ముందే ఆపాలని, సమాచారం ఇవ్వాలన్నారు. ఒకవేళ బాల్య వివాహం జరిగిన విషయం చెప్పక పోయినా, బాల్య వివాహాన్ని ప్రోత్స హించినా రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని కలెక్టర్ తెలి పారు. జిల్లాలో నేటికి ఇంకా చాలా గ్రామాల్లో ప్రజలకు బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి తెలియదని, ఇకపై అన్ని గ్రామాల్లో చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రచారం చేయా లని సంబంధిత అధికారు లను ఆమె ఆదేశించారు. ఇది మొదటి కార్యక్రమం అని, జిల్లా అంతటా ఇలాం టి అవగాహన కార్యక్రమాల ను నిర్వహిస్తారన్నారు. ఇక పై ఎక్కడైనా బాల్య వివాహం జరిగినట్లు రుజువైతే సంబం ధిత క్షేత్ర స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో సర్పం చులు కూడా బాల్య వివా హాలను అరికట్టాలనీ ఆమె సూచించారు. జిల్లాలో ఈ సంవత్సరం ఏ గ్రామంలో అయితే ఒక్క బాల్య వివా హం జరగకుండా అడ్డుకు న్న, అరికట్టిన సర్పంచులకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచి గా అవార్డు ఇప్పిస్తా నని కలెక్టర్ సమావేశంలో ప్రకటించారు. బాల్య వివా హాల నిర్మూలనకు జిల్లా విద్యా శాఖ, జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ అధికారు లు సమన్వయంతో పని చేసి జిల్లాలో డ్రాఫ్ అవుట్ పిల్లలు లేకుండా చూడాలని, అవస రమైతే ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అయినా చదివించా లని, ఈ సంవత్సరం జిల్లాలో బాల్య వివాహాల సంఖ్య జీరో గా డిక్లేర్ చేసి రాష్ట్ర స్థాయిలో మన జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా రికార్డు పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ బాల్య వివాహం నేరమని, 2006 లోనే చట్టం వచ్చింద ని, చట్టం అమలులోకి వచ్చి ఇరవై ఏళ్ళు అవుతున్నా నెలకో కేసు నమోదు కావడం దురదృష్టకరం అన్నారు. సంప్రదాయ మార్పు రాక పోతే చట్టాలున్నా వృధా అని అభిప్రాయ పడ్డారు. ముఖ్యం గా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేస్తున్నా రని, ఆడపిల్ల ను వేరే ఇంటికి తొందరగా పంపించాలనే ఆలోచన ధోరణి తల్లిదండ్రు లలో మారాలని ఎస్పీ తెలి పారు. డ్రాఫ్ అవుట్ అయిన ఆడపిల్లలకు బాల్య వివాహా లు చేస్తున్నారని, అందుకే డ్రాఫ్ అవుట్ పిల్లలను గుర్తిం చి పాఠశాలల్లో చేర్పించాలని ఆయన సూచించారు. నిరుపేదలైన తల్లిదండ్రులకు ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ మిష న్ మోడ్ లో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ సలహాదారు డేవిడ్ రాజ్ , బాల్య వివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం గురించి అధికారులు, ప్రజాప్రతినిధు లకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ వెంకట్ రాములు, ఆర్డిఓ రమేష్, డీ డబ్ల్యు ఓ రాజేంద ర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సీడబ్లుసీ చైర్మన్ అశోక్ కుమార్, డీసీపీవో కరిష్మా, సీ డబ్ల్యు సీ కమిటీ సభ్యులు, తహ సిల్దారులు, ఎంపీడీవోలు, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, ఎంపీ ఓలు, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు, వీ సీ పీ సీ లు, డీ సీ పీ వో బృందం, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## యశోద ఆస్పత్రిలో అత్యంత క్లిష్టమైన క్యాన్సర్ రోగులకు చికిత్స

**సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కారుమంచి....వెల్లడి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ వృద్ధులు, క్లిష్టమైన క్యాన్సర్ రోగుల చికిత్స కోసం భారతదేశంలోనే మొట్టమొదటి ఎంఆర్ ఎల్బీఎన్ఏసి ద్వారా ‘హైపో ఆర్ట్’ విధానాన్ని ప్రవేశపెట్టిన యశోద హాస్పిటల్స్ హైదరాబాద్, ఇండియా సరికొత్త విప్లవాత్మక సాంకేతికత హైపోఫ్రాక్షనేటెడ్ అడాప్టివ్ రేడియేషన్ థెరపీ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది అన్నారు. వృద్ధులకు, ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్లిష్టమైన క్యాన్సర్ రోగులకు చికిత్స అందించడంలో ఈ అత్యాధునిక సాంకేతికతను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా యశోద హాస్పిటల్స్ ప్రవేశపెట్టిందని తెలియజేశారు. అనంతరం యశోద హాస్పిటల్స్ హనంకొండ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కారుమంచి మీడియాతో మాట్లాడుతూ వయస్సు పైబడటం లేదా ఇతర సంక్లిష్ట వైద్య చరిత్రలు ఉన్నప్పటికీ ఇప్పుడు క్యాన్సర్ అన్నారు. గతంలో వృద్ధులలో లేదా కు సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని ఇతర తీవ్రమైన అనారోగ్యాలు ఉన్నవారిలో ముదిరిన క్యాన్సర్ కణితులకు చికిత్స చేయడం చాలా సవాలుతో కూడుకున్నదిగా తెలిపారు. సాంప్రదాయ దీర్ఘకాలిక రేడియేషన్ విధానాల వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు (సైడ్ ఎఫెక్ట్స్) వచ్చే ప్రమాదం గతంలోఎక్కువగా ఉండేది అన్నారు . ప్రస్తుతం క్లినికల్ ప్రాక్టీస్లోకి వచ్చిన ఈ ఐప్రోట్ ఆర్ట్ విధానం రోగులకు ఎంతోఉపశమనాన్ని కలిగిస్తోందని అన్నారు. దీని ద్వారా ప్రతి సెషన్లోనూ క్యాన్సర్ కణితిపై తక్కువ రోజుల్లోనే అత్యంత శక్తివంతమైన రేడియేషన్ మోతాదును అందించవచ్చు ఈ తెలిపారు. ఈ అధునాతన ‘హైపో-ఆర్ట్’ చికిత్సను సురక్షితంగా అందించడానికి డాక్టర్ కరుమంచి అత్యంత ఆధునికమైన ఎమ్మార్- ఎలఎన్ఏసి యంత్రాన్ని ఉపయోగిస్తున్నారు. ఈ సిస్టమ్ హై-ఫీల్డ్ ఎమ్మారై స్కానర్, లీనియర్ యాక్సిలరేటర్ల కలయికతో పనిచేస్తుందని తెలిపారు. గరిష్ట చికిత్సా ఫలితాలను పూర్తి రక్షణతో అందించడమే మా లక్ష్యం. హైఏఫ్రాక్షనేషన్ను భారతదేశపు మొట్టమొదటి ఎమ్మారై-గైడెడ్ అడాప్టివ్ విధానంతో జోడించడం ద్వారా, గతంలో సాధారణ చికిత్సలు తట్టుకోలేరని భావించిన వృద్ధులకు మరియు అడ్వాన్స్ స్టేజ్ క్యాన్సర్ రోగులకు కూడా మేము ఇప్పుడు విజయవంతంగా చికిత్స అందించి కొత్త ఆశలు కల్పిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కారుమంచి తెలిపారు.

## ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్ (క్యూసెట్ శ్రీను)



( లోకల్ గైడ్ షాద్ నగర్ )గురువారం రోజున ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము షాద్ నగర్ సంఘము మేనేజింగ్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్, (క్యూసెట్ శ్రీను) (షాద్ నగర్), ఉపాధ్యక్షుడిగా గోవిందు యాదయ్య(నర్సప్ప గూడ), ప్రధాన కార్యదర్శిగా ఎర్ర ఆంజనేయులు (ఎన్.బి.పల్లి), కోశాధికారిగా క్యామ నర్సిములు(షాద్ నగర్), డైరెక్టర్లుగా కొంగండ్ల పద్మమ్మ(కాకునూర్), గుండ్ల సిద్ధమ్మ(షాద్ నగర్), గౌర వెంకటయ్య(వీర్లపల్లి), ఎమ్మె వెంకటయ్య (ఎస్.బి.పల్లి), ఎదిర జంగయ్య (బోదునంపల్లి) లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చంద్రకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘము సభ్యులు డి.నర్సిములు, గోవిందు, జంగిలి మల్లయ్య, గడ్డం సుధాకర్, రాజుల యాదయ్య, ఎమ్మె బాలరాజు, ఎమ్మె ధనవంతు, ఎర్ర రవి, పిప్పళ్ల జంగయ్య, ఎదిర వెంకటయ్య, టి.శ్రీనివాస్, క్యామ సురేష్, క్యామ శ్రీశైలం, గడ్డం వెంకటేష్, కేంద్యాల రాజేష్, క్యామ రమేష్, కేంద్యాల శేషు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకోడూరు, ఇబ్రహీంనగర్ పీహెచ్‌సీల్లో డీఎంహెచ్‌వో డా. ధనరాజ్ ఆకస్మిక తనిఖీలు

**వర్షాకాల సీజనల్ వ్యాధుల నివారణ, మాతా-శిశు సంరక్షణ, పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి**



లోకల్ గైడ్ సిద్దిపేట జూన్ 18:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. ధనరాజ్ చిన్నకోడూరు, ఇబ్రహీంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవల నిర్వహణ, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న సేవలను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకొని అనంతరం రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, నీరు నిల్వ ఉండకుండా దోమల అభివృద్ధి చెందకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో డెంగ్యూ, మలేరియా, డయేరియా, ఫుడ్ పాయిజనింగ్, ఫైలేరియా, మెదడువాపు తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దోమల నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. మాతా-శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదుతో మొదలుకొని ప్రసవం జరిగేంత వరకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖప్రసవాలు జరిగేట్లట్లు చూడాలని, సి సెక్షన్ల ద్వారా ప్రసారాలు జరగకుండా ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజూ రక్త నమూనాలను సేకరించి టీ-హబ్‌కు పంపిస్తూ వాటిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అర్హులైన పిల్లలందరికీ సకాలంలో 100 శాతం వ్యాధి నిరోధక టీకాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందులను ఉండే విధంగా చూడాలని, ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపరచి జిల్లాను ఆరోగ్య సేవల అమలులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌వో డా. ధనరాజ్ సూచించారు. విధుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఐశ్వర్య, విజయ్ కృష్ణ, ఫార్మసీ ఆఫీసర్ ప్రభాకర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా ప్రతినిధి 18( లోకల్ గైడ్)బాసరలో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం బాసర పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరంలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పాత పుష్కర ఘాట్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లను భక్తులకు కనువిందుగా ఉండేలా సుందరీకరించాలని, కళ్యాణ కట్ట, పిండ ప్రదాన వేదికలు, దుస్తులు మార్చుకునే గదులను తక్షణమే నిర్మించాలని సూచించారు. చేపట్టే ప్రతి నిర్మాణ పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఘాట్ల సమీపంలో భక్తులకు తాగునీటి కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే, ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌పై కూడా చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, బాసర ఆలయ ఈవో అంజనా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి పెండింగ్ డి ఎ లు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి..

ఉపాధ్యాయులకు ఉపయోగ పడేలా హెల్త్ కార్డ్స్ ఉండాలి.. టిఆర్టియుజిల్లా ప్రధాన కార్యదర్శిఆర్ రంగారావు.. పిఆర్టియుమధిర మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లో రెండోరోజు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన నాయకులు..





మధిర :లోకల్ గైడ్ :పర్టు మధిర మండల శాఖ ఆధ్వర్యంలో రెండో రోజు మండలంలో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి పోలే సుధాకర్ పేర్కొన్నారు.రెండో రోజు మల్లారం,రొంపి మల్ల వంగవీడు,సిరిపురం మర్లపాడు మాటూరు నిదానపురం,టౌన్ లోని పాఠశాలలలో క్యాంపెయిన్ నిర్వహించినట్లు తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ పిఆర్సి పెండింగ్ డి ఏ లు పెన్షనర్స్ బకాయిలు పెండింగ్ బిల్లులు విడుదలపై ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని కానీ ఇప్పటికీ ఆ దిశగా చర్యలు ఏమి చేపట్టకపోవడం శోచనీయమని పి ర్సీ ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సీపీస్ రద్దు పై ప్రభుత్వం మాట నిలుపుకోవాలని కోరారు.పెండింగ్ డిఎ లు,పెన్షనర్స్ బకాయిలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని లేకుంటే త్వరలోనే ఉద్యమ కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు.హెల్త్ కార్డు మార్గదర్శకాలను త్వరగా విడుదల చేయాలని రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ఉపయోగపడేలా హెల్త్ కార్డ్స్ ఉండాలని పేర్కొన్నారు.బడిబాటను మరియు సెన్సెస్ విధులను విజయవంతంగా పూర్తి చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎ.రవికుమార్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ మండల బాధ్యులు పిల్లి నరసింహారావు ఎండీ జమీర్ మల్లెల శ్రీనివాస్ బాబు రాజా అజయ్ కుమార్ మహిళా ఉపాధ్యక్షురాలు పీడీపీ జ్యోతి మహిళా కార్యదర్శి టి.అనసూయ జి.కేశవులు గిరిబాబు,గుల్జార్,అరుణ శ్రీ ప్రమీల,లలిత కుమారి,తదితరులు,పాల్గొన్నారు..

# ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న ఇమ్మడి తిరుపతి రావు

పేద ప్రజల సొంత ఇంటి కళను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 18 : కారేపల్లి గ్రామంలోని తాళ్లూరి కోటయ్య దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు , పొంగులేటి శ్రీన్నన్న సహచరుడు ఇమ్మడి తిరుపతి రావు. తాళ్లూరి కోటయ్య కు, వారి కుమారుడు వినయ్ లకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సొంత ఇంటి కళను సాకారం చెయ్యడమే లక్ష్యంగా పనిచేస్తోంది. రాష్టంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వనీకి బ్రమ్మ రథం పడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులపై అపారమైన విశ్వాసం ఉంచారాని, మళ్ళీ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యం అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ నాయకులు డోంకేన రవీందర్, కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీను , ఎం. మల్లేష్ , పచ్చిపాల యుగంధర్ , తదితరులు పాల్గొన్నారు.

# కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయండి - జోనల్ కమిషనర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి.




లోకల్ గైడ్, రాజేంద్రనగర్ : కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతోపాటు నిర్దేశించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం యు సి డి ఆధ్వర్యంలో పి ఓ, సీ ఓ లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వేగవంతం చేయడం, బ్యాంక్ లింకేజీల పురోగతి, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ చీరల పంపిణీ తదితర కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా కొత్త ఎస్ హెచ్ జీ గ్రూపుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా, బ్యాంక్ లింకేజీలను మరింత మెరుగుపరచడం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలాన్నారు. ఇక ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు (పి ఓ ), కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీ ఓ లు) ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం సన్నవడ్ల కు బోనస్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 18 (లోకల్ గైడ్ తెలంగాణ)హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయం లో గురువారం రోజున ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూఇక్కడ ఉత్పత్తి అవుతున్న యూరియా ఎరువులను మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు రవాణా చేయడం వల్ల తెలంగాణలో కోరుత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్, మే మాసాలకు సంబంధించిన 47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇంకా రాష్ట్రానికి రావాల్సి ఉందని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు ఇద్దరు ఏనాడు పట్టించుకోలేదని విజయ రమణారావు తెలిపారు. రైతు గోస పేరిట యాత్రలు చేసిన బిజెపి నేతలకు యూరియా సమకూర్చే ఆలోచన లేదన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రైతు సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతు గోస ఏమో కాని. బిజెపి నేతల గోసే చూస్తే జాలి వేస్తోందని చెప్పారు. గతంలో కేసీఆర్ సన్నవడ్ల కు ఎన్నడు బోనస్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్ల కు ఇస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2 వేల కోట్ల బోనస్ రైతులకు చెల్లించడం జరిగిందని చెప్పారు. అలాగే, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను సేకరించడం జరిగిందని చెప్పారు. మార్క్ఫెడ్ ద్వారా 15 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను సేకరించినట్టు చెప్పారు. ప్రభుత్వానికి మక్కల కొనుగోలు వల్ల నష్టం వచ్చినప్పటికీ రైతుల కోసం భరించడం జరిగిందన్నారు. సన్నవడ్ల కు మళ్లీ బోనస్ చెల్లించడం జరుగుతుంది అని స్పష్టం చేశారు. వరి పంట వేయవద్దని తమ ప్రభుత్వం ఏనాడు చెప్పలేదని, పంటల మార్పిడి వల్ల భూసారం పెరుగుతుందని అలాగే, పామాయిల్ తోటల పెంపకం లాభాసటి వ్యాపారం అని రైతులను చైతన్యం చేయడం జరిగిందని చెప్పారు. భవిష్యత్తు అవసరాల కోసం పామాయిల్ విత్తనాలను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా రాష్ట్రంలోని తోటల పెంపకం చేయాలని మాత్రమే రైతులకు చెప్పడం జరిగిందన్నారు. కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఇద్దరు పోటీపడుతున్నారని చెప్పారు.

# ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉమ్మెంత్యాలలో ఘనంగా మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

## రూ. 2.46 కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

## చిన్న ఎల్కిచర్ల గ్రామంలో ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందని ఎల్కిచర్ల ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు

## ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించిందని గ్రామస్తుల హర్షం





( లోకల్ గైడ్ కొందుర్గు )?గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగినప్పుడే గ్రామాభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని ఉమ్మెంత్యాల గ్రామంలో గురువారం మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. రూ. 2.46 కోట్లతో రోడ్డు పనుల ప్రారంభం విగ్రహ ప్రతిష్టాపన అనంతరం గ్రామంలో సుమారు రూ. 2.46 కోట్ల భారీ నిధులతో చేపట్టనున్న బీటీ రీ-రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకర్ కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న ఉమ్మెంత్యాల రోడ్డు సమస్యకు నేటితో మోక్షం లభించిందని, నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తుల ఆనందోత్సాహాలు దశాబ్దాలుగా సరైన రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు భారీ నిధులతో రోడ్డు పనులు ప్రారంభం కావడంపై ఉమ్మెంత్యాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, పార్టీ నాయకులు కేకే, అక్రం మంగులాల్ వివిధ గ్రామాల సర్పంచులు, రాజ్ కుమార్,లాలాపేట నర్సింలు,గోపాల్,రమేష్ మహేష్,అంచ రాములు ఉమ్మెంత్యాల గ్రామస్తులు ఆనంద్, జి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, లక్ష్మయ్య, రాజు,ఎం రామచంద్రయ్య, జీబి కృష్ణ,రాంరెడ్డి,మధుసూదన్ రెడ్డి,విక్రమ్ నరేందర్ భూపాల్ గౌడ్, రవీందర్ యాదవ్,ఏ నరసింహులు, కే రాజు ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# వెల్దండ మండలంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ విస్తృత పర్యటన,

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బీసీ బాలుర వసతి గృహం పరిశీలన

## అభివృద్ధి పనులపై అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు,



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, వెల్దండ గ్రామాలలో జిల్లా కలెక్టర్ పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న గృహాలను సందర్శించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఇంటి నిర్మాణ పనుల స్థితిగతులు, ప్రభుత్వ సహాయం అందుతున్న తీరు, ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాలను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ........ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ చేరవేయడం అధికారుల బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేసి లబ్ధిదారులకు సకాలంలో గృహ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వెల్దండ గ్రామానికి చెందిన ఉడుత సుమాతమ్మ భర్త ఉడుత జంగయ్య దివ్యాంగుడని, ఆయనకు సదరం ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అంశాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధన మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తదనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడి వసతులు, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా వసతి గృహ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు.దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల అవసరాలు, భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండరాదని స్పష్టం చేశారు.మండలంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ లక్ష్యాల సాధనలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ కృష్ణ,వెల్దండ తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంఈవో చంద్రుడు నాయక్, వెల్దండ సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్, పెద్దాపూర్ సర్పంచ్ కేశమల్ల అనూష, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల గ్రామపంచాయతీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న అమరవీరుల స్తూపం

పరిశీలిస్తున్న షాద్ నగర్ తాలూకా జేఏసీ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి తొలి దశ మలిదశ ఉద్యమంలో ఎంతోమంది అమరులైన సందర్భంగా,వారి స్మారకార్థం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండల పరిషత్ ఆవరణలో షాద్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన అమరవీరుల స్తూపం చివరి దశలో ఉన్నందున, ఆ యొక్క నిర్మాణ పనులను జేఏసీ నేతలు పరిశీలించడం జరిగింది.అతి త్వరలోనే అమరవీరుల స్తూపం ఆవిష్కరిస్తామని,ఉద్యమకారులు మరియు అమరవీరుల కుటుంబాల సమక్షంలో ఆ తేదీని వెల్లడిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, జేఏసీ కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్,రాష్ట్ర పంచాయతీరాజ్ జనరల్ సెక్రెటరీ బాదేపల్లి సిద్ధార్థ, టీఎన్జీవో అధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నేటి బాల బాలికలే రేపటి భావి భారత పౌరులు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కృషి చేయాలి

దేవునిబండ తండా గ్రామ సర్పంచ్ ఎం శ్రీను ఉపసర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్

దేవునిబండ తండా ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ

పాఠశాలకు విద్యార్థులకు ఎల్లపుడు నా సహాయ సహకారాలు అందిస్తను సర్పంచ్ శ్రీను







( లోకల్ గైడ్ షాద్ నగర్ )గ్రామ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన నోటు పుస్తకాలను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాఠశాల హెడ్మాస్టర్ గ్రామ కార్యదర్శి పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా పంపిణీ చేశారు. ?విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: సర్పంచ్, ఉప సర్పంచ్ ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఎం శ్రీను పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ శ్రీను కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి గీత హెడ్మాస్టర్ భాస్కర్ తండా పెద్దలు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సమాజానికి ఉప్పల వెంకటేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమైనవి

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

తలకొండపల్లిలో ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవం

ప్రారంభించిన మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, శేషరెడ్డి



(లోకల్ గైడ్ షాద్ నగర్ )కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసి మరియు మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఏర్పాటు చేసిన ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్,శేషారెడ్డి తదితరులు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి ఇటువంటి విద్యాసంస్థలు ఎంతో దోహదపడతాయని విద్యా, సామాజిక రంగాల్లో ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఉప్పల వెంకటేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రశంసించారు.ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి కోసం ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఉప్పల వెంకటేష్ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవంలో మాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ హరి నాయక్,షాద్ నగర్ ప్రముఖులు మలిపెద్ది శంకర్,సంగేమ్ గోపాల్ రెడ్డి,కల్వకుర్తి మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు,సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ




గండిపేట, జూన్ 18 (లోకల్ గైడ్): అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలి శేరి లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ అన్నారు. గురువారం నార్సింగి సర్కిల్ కార్పొరేషన్ పరిధిలో 126 వార్డ్ లో అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి కలిసి పర్యవేక్షించారు, జరుగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పనులలో నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్లకు సూచించారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ శివ సాయి, ఏ ఈ సంతోష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చరామ్, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి విద్యార్థుల ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ రెన్యువల్ చేయాలి.,...



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 18 (లోకల్ గైడ్):బీసీ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రెన్యువల్ చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల రెన్యువల్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అర్హులైన విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు విద్యాసంస్థల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం త్వరలోనే అందించనుందని అన్నారు.అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఆ దరఖాస్తు పత్రాల జిరాక్స్ కాపీలను సంక్షేమ శాఖ కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ కోసం అభ్యర్థులు బీసీ కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ వివరాలన్నింటినీ ఆన్ లైన్లో ఖచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ఉపకార వేతనాలకు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం నేరుగా శాఖ కార్యాలయాన్ని సందర్శించవచ్చున్నారు. మరింత సమాచారం కొరకు, సందేహాల నివృత్తి కొరకు 9849290043 నంబరును సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకొని మెరుగైన ఫలితాలు సాధించాలి

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

కిట్టు యాదవ్ అగ్రి డ్రోన్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )కేశంపేట మండల కేంద్రంలో కిట్టు యాదవ్ ఏర్పాటు చేసిన అగ్రి డ్రోన్స్ సేల్స్ మరియు సర్వీస్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిదిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్‌ను ప్రారంభించిన అనంతరం యాజమాని కిట్టు యాదవ్‌ను అభినందిస్తూ,వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను రైతులకు చేరువ చేయడానికి చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ వ్యవసాయంలో అగ్రి డ్రోన్ల వినియోగం రైతులకు ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా పంటలపై ఎరువులు,పురుగుమందులను తక్కువ సమయంలో సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చని,దీంతో సమయం, శ్రమ మరియు ఖర్చు తగ్గుతాయని అన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరిగి మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. రైతులకు ఉపయోగపడే ఇలాంటి సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి,తూర్పుగడ్డ సర్పంచ్ థౌర్యా నాయక్,మాదేవ్ పూర్ సర్పంచ్ రవీందర్ రెడ్డి, భైరఖాన్ పల్లి సర్పంచ్ తన యుడు శివ యాదవ్, మాజీ సర్ప ంచులు తలసాని వెంకట్ రెడ్డి,తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి, తోట ఆంజనేయులు యాదవ్, బాల్ రాజ్ గౌడ్,కృష్ణయ్య,హరీ నాయక్,మాజీ ఎంపీటీసీ యాదయ్య, సుందరపూర్ డిప్యూటీ సర్పంచ్ యారం రాంరెడ్డి,మాజీ ఉపసర్పంచులు సుదర్శన్ సెట్, రాంరెడ్డి,దీ=ా నాయకులు నరేందర్ జి,అబ్బీ శ్రీనివాస్,మని గౌడ్,నిర్దవెల్లి నాగరాజు,పల్లటి కృష్ణయ్య,కేశంపేట మురళి, తలసాని ప్రవీణ్ రెడ్డి, సత్యనారాయణ, బద్రు నాయక్,దినేష్ సాగర్, అన్వారీ రాజు,షాప్ యజమాని కిట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యతోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చెరగలరు

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

భాష్యం స్కూల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి






( లోకల్ గైడ్ షాద్ నగర్ )జిల్లెడ్ చౌదరిగూడ మండలం లాలాపహాడ్ చౌరస్తాలో భాష్యం స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్య ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నాణ్యమైన విద్యతోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించే విధంగా విద్యాసంస్థలు కృషి చేయాలని సూచించారు.లాలాపహాడ్ ప్రాంతంలో భాష్యం స్కూల్ ప్రారంభం కావడం విద్యాభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో భాష్యం యాజమాన్యం,కొందర్గు మాజీ జడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు కోనేరు నర్సింగరావు,మాజీ సర్పంచులు గోపాల్ నాయక్,హరినాయక్ నాయకులు సంజీవ రెడ్డి,రమేష్ నాయక్,మన్య,నర్సిములు,శ్రీరా ములు యాదవ్,రమేష్ యాదవ్ అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆయిల్ మరియు గ్యాస్ లేకుండా వంటల పోటీలు



ఖమ్మం లోకల్ గైడ్ :ఖమ్మం : మన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో గ్యాస్ మరియు ఆయిల్ లేకుండా వంటల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు . సమాజంలో ఆరోగ్యకరమైన వంటలు భావితరాలకు అందించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశం అని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పమ్మీ అనిత అన్నారు . ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు బహుమతి ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా నాయకురాలు గోలి ఫణి కుమార్ , మమతా , విజయ తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ల్లో మరమ్మతుల ను వేగవంతంగా పూర్తి చేయాలి...

---- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..




వనపర్తి లోకల్ గైడ్ జూన్ 18 :( అంబటి స్వామి ప్రతినిధి). ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరమ్మతుల కోసం మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో ని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా కళాశాలలో మరమ్మతు పనులపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో భవనాల మరమ్మతుల కోసం మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి రాబోయే నెల రోజుల్లోగా పనులన్నీ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తయిన తర్వాత యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని అంగన్వాడీలకు సంబంధించి మంజూరైన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలి...జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో చెప్పుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జూన్ 23వ తేదీన ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించేందుకు నిర్వహించనున్న 2కే కార్యక్రమంలో అందరూ జూనియర్ కళాశాలల సిబ్బంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, డి ఐ ఈ ఓ నరేంద్ర కుమార్, జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామాలలో ఐక్యత

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ఉమ్మెంత్యాలలో మైసమ్మ తల్లి ప్రతిష్టోత్సవంలో పాల్గొన్న అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )కొందుర్గ్ మండలం ఉమ్మెంత్యాల గ్రామంలో నిర్వహించిన శ్రీ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టోత్సవ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలను ఆత్మీయంగా పలకరించి, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ అభివృద్ధి మరియు ప్రతిష్టోత్సవ కార్యక్రమం నిర్వహణకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణకు అందరూ సహకరించాలని అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ నటరాజన్, మాజీ ఎంపీపీ జంగయ్య గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, నాయకులు ఈగ వెంకట్ రెడ్డి, భూపాల్ గౌడ్, హన్మంత్ రెడ్డి, ఈగ నరసింహా రెడ్డి, కృష్ణ, శ్రీకాంత్, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, నందులాల్, మల్లారెడ్డి, శ్రీను, తదితరులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనారిటీ యువత,కు ఉచిత ఫౌండేషన్ కోర్సు

జిల్లా అధికారి రషీద్

నారాయణపేట జూన్ 18;మైనార్టీ విద్యావంతులైన యువతకు ఉచిత ఫౌండేషన్ కోర్స్ నిర్వహిస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ అధికారి ఎం. ఎ.రషీద్ ఒక ప్రకటనలో తెలిపారు.అందుకోసం దరఖాస్తులు ఆహ్వానించినట్లు తెలిపారు.దరఖాస్తులకు ఈ నెల 25 వరకు గడువు ఉందనితెలిపారు.వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# రాష్ట్ర బిజెపి చీఫ్ పాల్గొనే సంపర్క్ అభియాన్ ను ఘనంగా నిర్వహించాలి

బిజెపి నేతల పిలుపు



నారాయణపేట జూన్ 18:(లోకల్ గైడ్): దేశ ప్రధాని నరేంద్రమోడీ 12 ఏళ్ల సుపరిపాలపై నిర్వహిస్తున్న సంపర్క్ అభియాన్ ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర బిజెపి సీనియర్ నేత నాగురావు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సంపర్క్ అభియాన్ ముగింపు కార్యక్రమం సందర్భంగా ఈ నెల 21 న నారాయణపేట జిల్లా కేంద్రం లోని ఎస్ ఆర్ గార్డెన్ లో మేధావుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచదర్ రావు పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశానికి అత్యధిక సంఖ్యలో మేధావులు పాల్గొనేలా కృషి చేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు ,పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంది మౌనా శ్రీనివాస రెడ్డి పరామర్శలు



ఆదిలాబాద్ జిల్లా (లోకల్ గైడ్): ఆప్తులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్నవారి కుటుంబాలకు ,అనారోగ్యంతో బాధపడుతున్నవారి చెంతకు వెళ్లి వారికి కొండంత ధైర్యాన్ని ఇస్తారు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి. గురువారం సాత్నాల మండలం మేడిగూడ గ్రామానికి చెందిన సామ భోజరెడ్డి, చిట్యాల భగవాండ్లు అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందిన దుబ్బగూడ గ్రామానికి చెందిన టేకం గంటు బాయి, ప్రమాదవశాత్తు మృతిచెందిన సాలై తాండ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ ,అనారోగ్యంతో మృతి చెందిన జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామానికి చెందిన కజ్జర్ల లోక కిష్టారెడ్డి నివాసాలకి వెళ్లి ఆయా కుటుంబాలను పరామర్శించి వారి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. ఆమె వెంట ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,సుందర్ గిరి సర్పంచ్ కుమ్ర కమల బాయి, ఉప సర్పంచ్ నిమ్మల గౌతమ్ రెడ్డి,దుబ్బగూడ సర్పంచ్ జాదవ్ కాలురామ్ కాంగ్రెస్ నాయకులు అల్చేట్టి నాగన్న,ఎం ఎ షకీల్, డేరా కృష్ణా రెడ్డి, బోనగిటి సంటెన్న, భూమన్న, ఏనుగు రవీందర్ రెడ్డి, రాథోడ్ శ్యామ్ రావు, క్యాతం శివప్రసాద్ రెడ్డి,సోయం అవినాష్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

చల్లగరిక జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా అథారిటీ



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఎన్‌రోల్‌మెంట్ శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఆయన చిట్యాల మండలం చల్లగరిక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను, మధ్యాహ్న భోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వేసవి సెలవులు ఎలా గడిపారో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనందున విద్యార్థులంతా క్రమం తప్పకుండా బడికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



### హాజరు శాతంపై అసంతృప్తి..

పాఠశాలలో మౌలిక వసతులు, సౌకర్యాలు అద్భుతంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులలో పఠనాశక్తిని పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, లైబ్రరీ కార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం:

అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులతో కలిసి కింద కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూనే విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి జ్ఞానాన్ని పరిశీలించారు. వంటలు చాలా బాగున్నాయని వంట సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని, ఉన్నత విద్యావంతులుగా మారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డీఈఓ రాజేందర్, తహసీల్దార్ వసంత రావు, ఎంపిడిఓ జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, గ్రామ సర్పంచ్ జంపయ్య, వార్డు సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శ



లోకల్ గైడ్ ( బెజ్జంకి )జూన్ 18: మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ గురువారం బెజ్జంకి మండలంలోని బేగంపేట, గూడెం, బెజ్జంకి, చిలాపూర్ గ్రామాల్లో పర్యటించి ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబాలకు మనోధైర్యం నూరిపోస్తూ ఓదార్పునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, సర్పంచ్‌లు పెద్దన్న శ్రీధర్, శ్రీనివాస్, రావుల రామకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, శేఖర్ బాబు, రమేష్, కొరివి తిరుపతి, డీటీ రాజు, మల్లికార్జున్, శ్రీకాంత్, రాజ మహేందర్ రెడ్డి, అజయ్, శివ మహేష్, శేఖర్, కిరణ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ చేసిన

లింగారెడ్డి గూడ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ - ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్



(లోకల్ గైడ్ షాద్ నగర్ )గ్రామ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని దాదాపు 50 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన నోటు



పుస్తకాలను గ్రామ సర్పంచ్ ఏం సి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ మరియు పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా పంపిణీ చేశారు. ?సర్పంచ్, ఉప సర్పంచ్ ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ లు పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.చదువే అసలైన ఆస్తి ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఉప సర్పంచ్ అశోక్ కొనియాడారు..

## రైల్వేలో జాబ్స్ ఇప్పిస్తామని మోసం

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి జూన్ 18 (లోకల్ గైడ్) రూ.16.80లక్షల వరకూ టోకరా బాదితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కేసు నమోదు చేసిన ధరూర్ పోలీసులుతాను రైల్వే ఉద్యోగినంటూ నమ్మించి రైల్వే లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూళ్లు చేసిన ఘరాన మోసం జోగుళాంబ గద్వాల జిల్లాలో బయటపడింది. బాదితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటకుపొక్కింది.ధరూర్ ఎస్ఐ నందీకర్ కథనం ప్రకారం..గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన పుల్లన్న అనే వ్యక్తి తాను రైల్వేలో ఉద్యోగినంటూ అందరిని నమ్మించాడు. ఈ క్రమంలో అల్వాల్ పాడు గ్రామానికి చెందిన కొందరు నిరుద్యోగుల తల్లిదండ్రులతో రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నమ్మ బలికాడు. అతని మాయ మాటలు నమ్మిన బాధితులు లక్షల రూపాయలు చెల్లించారు. తీరా కాలం గడిచే కొద్ది ఉద్యోగాకు ఇప్పించకపోవడంతో తమ డబ్బులు తమకు చెల్లించాలని బాధితులు కోరడంతో అప్పటి నుంచి పరారిలో ఉన్నాడు. తాము మోసపోయామంటూ బాధితులు ధరూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ధరూర్ ఎస్ఐ నందీకర్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను అరికట్టాలి ఎస్ మల్లేష్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి




లోకల్ గైడ్, గండిపేట : ప్రైవేట్ పాఠశాలల లో అధిక ఫీజులను అరికట్టాలని గండిపేట్ మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్ మల్లేష్ అన్నారు. గురువారం మండల మండల విద్యాధికారి వెంకటేశం ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ మల్లేష్ మాట్లాడుతూ.... మండల పరిధిలోని గుర్తింపు లేని 17 ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేసినప్పటికీ సుమారు 184 ప్రవేట్ పాఠశాలలు మండలంలో విస్తరించాయని ఆయన వివరించారు. బుక్స్ యూనిఫామ్ పేరుతో అధిక ఫీజులను తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇరుకైన గదులలో విద్యా బోధన విద్యార్థులకు అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే వాటి మీద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనికి విద్యాధికారి వెంకటేశం స్పందిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటిని వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# .ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగంలో గేమ్ చేంజర్ గా బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్




లోకల్ గైడ్ ' ఖమ్మం.....బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల.....2016 లో శంకుస్థాపన గత ప్రభుత్వంలో పడావు పడ్డ ఫుడ్ పార్క్ ......రోడ్ ..రైల్వే ..పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా స్ట్రాటజిక్ లొకేషన్ లో ఫుడ్ పార్క్ ఏర్పాటులో మంత్రి తుమ్మల ముద్ర......వ్యవసాయ ఉద్యాన ఆక్వా పౌల్ట్రీ రంగాలకు కీలకంగా మారనున్న ఫుడ్ పార్క్ ..... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంప్లాయిమెంట్ హబ్ గా మారనున్న బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ .ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగంలో గేమ్ చేంజర్ గా బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ మారనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దార్శనికత తో ఉన్నారు.బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పీ. ఎం కె.ఎస్ వై పథకంలో భాగంగా సత్తుపల్లి మండలం బుగ్గపాడు లో 2016 ఫిబ్రవరి 5 వ తేదీన ఆమోదం తెలిపారు. 60 ఎకరాల విస్తీర్ణంలో ఫుడ్ పార్క్ కు నాడు మంత్రిగా ఉన్న తుమ్మల పునాదులు వేశారు.పొలం నుంచి మార్కెట్ వరకు ఉత్పత్తుల విలువ పెంచే విధంగా ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల కోసం కోర్ ప్రాసెసింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బూజ హబ్ గా ఫుడ్ పార్క్ ఏర్పాటు ఉద్దేశ్యం. ప్రాదమిక ప్రాసెసింగ్ కేంద్రాలు ూాజ సేకరణ కేంద్రాలు జజ లు బూజ కి మద్దతుగా ఉంటాయి.....బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ లో బూజ రెండు ూాజ లు పూర్తి అయ్యాయి.మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 109 కోట్లు అందులో 99 కోట్లు ప్రాజెక్ట్ వ్యయం కాగా మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి 28 కోట్లు గ్రాంట్ ఇచ్చారు. ప్రస్తుతం 26 ఎకరాల్లో 26 ప్లాట్స్ లో పలు కంపెనీలకు ప్లాట్స్ కేటాయించారు. గొర్లాస్ గ్రీన్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ...ఇన్ఫినిటీ ఇండస్ట్రీస్ లకు ప్లాట్స్ కేటాయించారు. తాజాగా దీపక్ నెక్స్ జెన్ ఆక్వా ప్రాజెక్ట్ కు స్థలం కేటాయించారు. 615 కోట్లు దీపక్ నెక్స్ జెన్ పెట్టుబడులు తో 3200 మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి....గత ప్రభుత్వంలో పడావు పడ్డ ఫుడ్ పార్క్ 2016 లో నాడు పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు.తొమ్మిది ఏళ్ళు పూర్తయినా బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలవ్వ లేదు.రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కొలువు తీరాక వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల బుగ్గపాడు ఫుడ్ పార్క్ పనులు పురోగతి పై ప్రత్యేక దృష్టి సారించారు.పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి ఇప్పటికే రెండు దఫాలు సమీక్ష నిర్వహించారు. అనుమతులు వేగవంతం చేసి, ఫుడ్ పార్క్ ప్రారంభం చేయాలని సంబశీధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు....స్ట్రాటజిక్ లొకేషన్ లో మెగా ఫుడ్ పార్క్ రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల .... యువత ఉపాధికల్పనకు కేరాఫ్ గా మారనున్న బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ పాలన అనుభవం కలిగిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు వ్యవసాయ రంగంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు బాటలు వేసి తనదైన ముద్ర వేశారు. వ్యవసాయ ఉద్యాన పంటలకు సత్తుపల్లి అశ్వారావు పేట ప్రాంతాలు కేరాఫ్ గా ఉన్నాయి. దాంతో రైతాంగానికి మేలు చేసేలా పంట ఉత్పత్తులకు విలువ ఆధారిత మార్కెట్ పెంచేలా అగ్రి బై ప్రొడక్ట్స్ పరిశ్రమల స్థాపన జరిగేలా ఫుడ్ పార్క్ కు రూపకల్పన చేసారు......రోడ్డు రైల్వే పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా స్ట్రాటజిక్ లొకేషన్ గా సత్తుపల్లి బుగ్గపాడు.మెగా ఫుడ్ పార్క్ కి నాడు మంత్రి తుమ్మల రూపకల్పన చేశారు.. 150 కి.మీ పరిధిలో వ్యవసాయ, ఉద్యాన , ఆక్వా , పౌల్ట్రీ లభ్యత దృష్ట్యా బుగ్గపాడు లో వ్యూహాత్మక ప్రదేశంగా ఎంపిక చేసారు..నేషనల్ హైవే రోడ్ నెట్ వర్క్..నుండి 22కి.మీ 216 నుండి 40 కి.మీ 65 నుండి 104 కి.మీనాగపూర్ - విజయవాడ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి...రైల్ నెట్ వర్క్...కొత్తగూడెం రైల్వేస్టేషన్ 49కి.మీఖమ్మం రైల్వేస్టేషన్ 92 కి.మీకొండపల్లి రైల్వే లింక్ 95 కి.మీవిమానాశ్రయం..విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం 111 కి.మీహైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 299 కి.మీసముద్ర నౌకాశ్రయం..కాకినాడ సముద్ర ఓడరేవు 184కి.మీమచిలీపట్నం సముద్ర ఓడరేవు 170 కి.మీలివైజాగ్ సముద్ర ఓడరేవు 325 కి.మీకృష్ణపట్నం సముద్ర పోర్ట్ 420 కి.మీ కనెక్టివిటీ దృష్ట్యా స్ట్రాటజీకి లొకేషన్ లో మెగాఫుడ్ పార్క్ ఏర్పాటు తో ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు ఉన్న జిల్లాలలో తెలంగాణ వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకు రానుందని మంత్రి తుమ్మల లాంగ్ విజన్ తో ఉన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి వరంగా మారిన బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుతో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల పై హర్షం వ్యక్తం చేస్తున్నారు రైతన్నలు.

## లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి.... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పనిసరి

వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు

జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్- 18:లోకల్ గైడ్ :లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్ హాల్లో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ లేఔట్ అనుమతులకు వచ్చిన 17 దరఖాస్తులను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఎస్.డి.సి. సదానందం, ఇర్రిగేషన్ సిఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, సుడా సిపిఓ రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు.... పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీపీ అంబర్ కిషోర్ ఝా..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఈనెల 21న నిర్వహించనున్న నీట్ రీ ఎగ్జామినేషన్‌ను నేపథ్యంలో మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి గురువారం పరిశీలించారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతు పరీక్ష ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలపై చర్చించి ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు.పరీక్షకు అధిక సంఖ్యలో మహిళా అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నందున,బందోబస్తు విధుల్లో మహిళా పోలీసు సిబ్బంది,మహిళా హోంగార్డులను ఎక్కువ సంఖ్యలో నియమించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రశ్నాపత్రాల రవాణా,భద్రపరిచడం,సమాధాన పత్రాలను సురక్షితంగా తిరిగి డిపాజిట్ చేయడం వంటి ప్రక్రియలకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.నీట్ రీ ఎగ్జామినేషన్‌ను పూర్తిస్థాయిలో సురక్షితంగా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరఫున డీసీపీలు, ఏసీపీలు,ఇతర అధికారులు జిల్లా యంత్రాంగంతో సమన్వయంగా పనిచేస్తారని సీపీ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు 21న ఆదివారం నిర్వహించనున్న నీట్ రీ ఎగ్జామినేషన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు.గతంలో ప్రశ్నాపత్రం లీకేజీ ఘటన కారణంగా ఈ రీ ఎగ్జామినేషన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలో మొత్తం1204 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానుండగా,వారి కోసం 5పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల్లోని



ప్రతి గదిలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి,పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని భద్రతా,పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రశ్నాపత్రాల రవాణా,భద్రపరిచే ప్రక్రియలను నిర్దేశిత నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.గతంలో కూడా నీట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లే,ఈసారి కూడా పోలీసు శాఖ,పరీక్ష నిర్వహణ సంస్థ,విద్యాసంస్థల సిబ్బంది,రెవెన్యూ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో నీట్ రీ ఎగ్జామినేషన్‌ను ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్,మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్ చికిత్సలలో విప్లవాత్మక మార్పులు.

- హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజేష్ గౌడ్.

- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం




మహబూబ్ నగర్ జూన్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఫ్లోరోసెన్స్ గైడెడ్ మరియు రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు గత దశాబ్దంలో క్యాన్సర్ చికిత్సలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయనీ హైదరాబాదులోని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ యూనిట్. డా. రాజేష్ గౌడ్ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ ఒ రోబోటిక్ సర్జన్ అన్నారు. ఈ విషయమై మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్యూమర్ బయాలజీపై మెరుగైన అవగాహన పెరగడంతో,నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా,రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తి నయం చేయడం అని అన్నారు.ఈ మార్పులో అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో ఒకటి రోబోటిక్ శస్త్రచికిత్స మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ. ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం, తక్కువ టిష్యూ డ్యామేజ్, తక్కువ రక్తనష్టం మరియు వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయన్నారు.హై-డెఫినిషన్ 3ణ విజన్, ట్రెమర్-ఫ్రీ ఇన్స్ట్రుమెంట్స్, మరియు మనిషి చేతి కదలికలను అనుకరించే షతీఱర్వం ఱఅర్‌తీబఎవత్‌ం ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహించవచ్చున్నారు.సాధారణంగా చెప్పాలంటే, పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎఎ చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారన్నారు.దీని వలన రోగికి తక్కువ నొప్పి, చిన్న మచ్చలు, తక్కువ రక్తనష్టం కలుగుతుందన్నారు.ఇంకా స్మార్ట్ టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) కలయికతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయన్నారు.మహిళల క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీమహిళల క్యాన్సర్లలో, ముఖ్యంగా గర్భాశయ మరియు అండాశయ క్యాన్సర్లలో, రోబోటిక్ ఞుఎఅఘ్మశ్రీ ష్ట్రఎర్వతీవష్శీఎఎ శ్రీఎఎజూష్ట్ర అశీఎవ ఎఱంంవష్‌ఱశీఅ వంటి క్లిష్టమైన ఆపరేషన్లు సురక్షితంగా చేయవచ్చు. గతంలో 4-5 రోజుల ఆసుపత్రి ఉండాల్సి వచ్చేది; ఇప్పుడు చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయవచ్చన్నారు.రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీరొమ్ము క్యాన్సర్ చికిత్సలో కూడా ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ కొత్త దిశను చూపుతోంది. ప్రత్యేకమైన డై ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత, క్యాన్సర్ నుండి మొదట ప్రభావితమయ్యే సెంటినెల్‌లింఫ్ నోడ్స్ (ూవత్‌ఱఅవశ్రీ ూఎఎజూష్ట్ర చీశీఎవం) ప్రత్యేక కెమెరా ద్వారా స్పష్టంగా కనిపిస్తాయి. దీని వలన అవసరమైన లింఫ్ నోడ్స్ను మాత్రమే ఖచ్చితంగా తొలగించవచ్చున్నారు.గతంలో లాగే అన్ని లింఫ్ నోడ్స్ తొలగించాల్సిన అవసరం తగ్గి, చేతి వాపు (ూఎఎజూష్ట్రవఎవమ్ఞు), నొప్పి మరియు ఇతర సమస్యలు గణనీయంగా తగ్గుతాయన్నారు. ఇది రోగి జీవన నాణ్యతను మరింత మెరుగుపరుస్తుందన్నారు.యూరాలజీ క్యాన్సర్లలో సరికొత్త మార్పులుప్రోస్టేట్, బ్లాడర్, కిడ్నీ మరియు అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో రోబోటిక్ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చిందన్నారు.ప్రోస్టేట్ మరియు బ్లాడర్ క్యాన్సర్లలో ప్రాంతం చాలా ఇరుకుగా ఉండటం వల్ల క్లిష్టంగా ఉండేది. ఇప్పుడు ద్వారా మెరుగైన అవతీజవ సాధ్యమై, మెరుగ్గా కాపాడవచ్చున్నారు.కిడ్నీ క్యాన్సర్లలో ఎక్కువగా చేయగలుగుతున్నామన్నారు.అంటే కేవలం ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి, మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడటం సాధ్యమవుతోందన్నారు.దీని వలన పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి, క్యాన్సర్ నియంత్రణలో ఎలాంటి రాజీ లేకుండా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.

## అరణ్య అర్బన్ పార్కును వర్చువల్ గా ప్రారంభోత్సవం చేసిన సీ.ఎం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 18 : నిజామాబాద్ నగర శివారులో గల మాక్లూర్ మండలం చిన్నాపూర్ వద్ద ఏర్పాటు చేసిన అరణ్య అర్బన్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చువల్ పద్ధతిలో గురువారం గుర్రంగూడ నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అర్పన, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, వి. భుజంగ రావు, అదనపు డీసీపీ శుభం ప్రకాష్ నగ్రాలే, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తదితరులు అరణ్య అర్బన్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సఫారీ వాహనంలో పర్యటించి అర్బన్ పార్క్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఓపెన్ జిమ్ లు, వాకింగ్ ట్రాక్, ప్లే జోన్ ఏరియా, కల్వర్టులు, పర్కులేషన్ ట్యాంకులు, వాచ్ టవర్, సోలార్ ద్వారా నడిచే బోరుబావులు, రోడ్డు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, అటవీ ప్రాంతాన్ని కాపాడడానికి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు, ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అటవీ ప్రాంత అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో అటవీ శాఖ కార్యక్రమాలను సైతం ప్రభుత్వం కొనసాగించిందని గుర్తు చేశారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెట్లు నరకడం ఎంతో సులభం అని, కానీ పర్యావరణానికి, ప్రాణికోటికి ఎంతో మేలు చేకూర్చే మొక్కలు నాటి, వాటిని కాపాడడం గురించి ఎంతో మంది తమకు ఎందుకులే అని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి భాగస్వామ్యం ఉన్నప్పుడే, పచ్చదనం పెంపొందించబడుతుందని అన్నారు. జిల్లాలో అటవీ శాఖ పరంగా చేపట్టే కార్యక్రమాలకు. జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, 63వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని, నిజామాబాద్ నగరానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనే 476 ఎకరాల విస్తీర్ణంలో అరణ్య అర్బన్ పార్క్ ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దైనందిన కార్యకలాపాలతో అలసిన వారికి అర్బన్ పార్క్ ఆహ్లాదం పంచుతుందని, వ్యాయామం చేసుకునే వారికి మరింత వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. అర్బన్ పార్క్ లో మరిన్ని వసతులు అందుబాటులో తెచ్చేలా జిల్లా యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు. అర్బన్ పార్క్ లో అసాంఘిక శక్తులకు ప్రవేశం లేకుండా గట్టి నిఘా ఉంచాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ ప్రాంత సంరక్షణ, విస్తీర్ణం పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. పచ్చదనం పెంపొందించే కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అడవులకు నష్టం కలిగించే వారి పట్ల అటవీశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయన్న, డీఎఫ్ఓ సుధాకర్, సర్పంచ్ లు కే.లత, గంగాధర్, చిన్నా, విద్యార్థిని, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సమగ్ర సవరణ పొరపాట్లు లేకుండా నిర్వహించాలి జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.గురువారం జిల్లాలోని మంచిర్యాల రాజస్వ మండలాధికారి కార్యాలయం,బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ తో కలిసి సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం,సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం,భూభారతి పెండింగ్ దరఖాస్తులు,భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 25నుండి నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని,ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని,బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు.భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని,కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని,సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు.జిల్లాలోని ఎల్ పి జి వినియోగదారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యక్ష లబ్ధి బదిలీ పథకం ద్వారా గ్యాస్ రాయితీని నిరంతరంగా పొందేందుకు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని తెలిపారు.వినియోగదారుల బ్యాంకు ఖాతాలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని,ఇప్పటి వరకు బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయని వినియోగదారులు ఈనెల 30లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.నిర్ణీత గడువులోగా బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయని వినియోగదారులకు రాయితీ జమ కావడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.ఎల్ పి జి రీఫిల్ సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.రేషన్ కార్డుదారులు ఈ కెవైసి పూర్తి చేయాలి.జిల్లాలోని రేషన్ కార్డుదారులందరు తప్పనిసరిగా ఈ కెవైసి పూర్తి చేయాలని తెలిపారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ప్రతి రేషన్ కార్డులో ఉన్న సభ్యులందరు ఈ కెవైసి పూర్తి చేయడం తప్పనిసరి అని తెలిపారు.రేషన్ కార్డులో ఉన్న సభ్యుల పారదర్శకతను నిర్ధారించడానికి,నకిలీని నిరోధించడానికి,అర్హత కోల్పోయిన వారిని గుర్తించి రికార్డులను నవీకరించేందుకు ఈ కెవైసి ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు.ఇప్పటివరకు ఈ కెవైసి చేయించుకోని రేషన్ కార్డుదారులు తమ సమీపంలోని రేషన్ దుకాణాలను సందర్శించి,అక్కడ ఏర్పాటు చేసిన ఈ పాస్ యంత్రం ద్వారా వెంటనే పూర్తి చేయించుకోవాలని తెలిపారు.

# ఎల్బీ నగర్‌తో ప్రత్యేక అనుబంధం

- .అభివృద్ధే నా లక్ష్యం
- కష్టకాలంలో అండగా నిలిచిన ప్రజలకు రుణపడి ఉంటా
- కాంగ్రెస్ కార్యకర్తల పోరాటంతోనే ప్రజా పాలన సాధ్యమైంది
- గుర్రంగూడ వనమహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్ సిటీ బ్యూరో(లోకల్ గైడ్ ):: ఎల్బీ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలోని క్లిష్ట పరిస్థితుల్లో ఎల్బీ నగర్ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు అందించిన మద్దతును ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. గుర్రంగూడలో వనమహోత్సవ కార్యక్రమం సందర్భంగా సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. 2018 శాసనసభ ఎన్నికల్లో రాజకీయ కుట్రల కారణంగా కొడంగల్‌లో ఓటమి పాలైన సమయంలో తన రాజకీయ భవిష్యత్తుపై చాలామంది సందేహాలు వ్యక్తం చేశారని సీఎం గుర్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తనపై నమ్మకం ఉంచి మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని చెప్పారు.ఆ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గ ప్రజలు దాదాపు 30 వేల మెజార్టీ ఇచ్చి తనను గెలిపించడమే కాకుండా, ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకు బలం చేకూర్చారని తెలిపారు. పార్లమెంటులో ప్రజా సమస్యలపై గట్టిగా పోరాడిన తన సేవలను గుర్తించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారని వివరించారు.పీసీసీ చీఫ్‌గా మూడేళ్ల పాటు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడి, లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా పాలనను ఏర్పాటు చేయగలిగామని సీఎం అన్నారు.పదవుల కోసం పార్టీని వదిలివెళ్లారు.ఈ సందర్భంగా గతంలో ఎల్బీ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు పదవుల కోసం పార్టీని, కార్యకర్తలను వదిలి వెళ్లిపోయారని పరోక్షంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రం పార్టీ జెండాను వదలకుండా కష్టకాలంలో అండగా నిలిచారని కొనియాడారు.నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన ప్రజలు అధికంగా నివసిస్తున్న ఎల్బీ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "నాకు అండగా నిలిచిన ఎల్బీ నగర్ ప్రజల రుణం తీర్చుకునేలా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం పార్టీని పటిష్టం చేయాలి శివకుమార్ రెడ్డి





నారాయణపేట జూన్ 18:(లోకల్ గైడ్)నారాయణపేట మండల,పట్టణ నూతన కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం గురువారం షీలా గార్డెన్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజక వర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కుంభం శివకుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కే.వెంకటేష్ గౌడ్ లను సన్మానించారు.ఈ సందర్భంగా శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల కు అందించి పార్టీపై నమ్మకం పెంచి కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయాలని సూచించారు.ప్రధానంగా అందరినీ కలుపుకు పోయి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వన మహోత్సవం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లా వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని భీమారం మండలంలోని అటవీ ప్రాంతంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,డిసిపి ఎ భాస్కర్,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,తహసిల్దార్ సదానందం,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్,అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్,సర్పంచ్ విజయలక్ష్మి లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటినట్లు తెలిపారు.2026 వనమహోత్సవంలో జిల్లాకు కేటాయించిన 41లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను,ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్,సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు.మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి,రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు.రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని,నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.పాఠశాలలు,కళాశాలల ఆవరణలో పూలు,పండ్ల మొక్కలు నాటాలని,జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని,ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు.

## లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం...

రాజీయే రాజమార్గం....

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి.

జిల్లా ఎస్పీ నితికా పంత్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈనెల 20న శనివారం నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ కోరారు.రాజీ పడదగిన వివిధ రకాల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదాలు,ఆస్తి విభజన వివాదాలు,కుటుంబ,వైవాహిక జీవితానికి సంబంధించిన సమస్యలు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాలు పరస్పర రాజీ ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.చిన్న చిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టు తిరుగుతు తమ సమయం,ధనం వృథా చేసుకోవద్దని సూచించారు.రాజీయే రాజమార్గం అనే భావనతో న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు.జిల్లాలోని పోలీసు అధికారులు,కోర్టు విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి,సంబంధిత ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు.తమ కేసుల్లో రాజీ ద్వారా పరిష్కారం కోరుకునే వారు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలను ముగించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## గిరిజన బాలుర కళాశాల వసతి గృహం ప్రారంభం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్18(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ అశోక్ కాలనీలోని ఐటీడీఏ గిరిజన కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన గిరిజన బాలుర కళాశాల వసతి గృహాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి, భోజనం, విద్యా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వసతి గృహ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది



సేవాభావంతో పనిచేస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీ గొట్టిముక్కుల నాగసాగర్, సహాయ గిరిజన అభివృద్ధి అధికారి హసీనా బేగం, ఏసీఎంఓ శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహ అధికారులు రాజయ్య, ఆల్య, సుధాకర్, రాజారావు, శ్రీనివాస్, బ్రహ్మచారి, కృష్ణమోహన్, షేక్ అలీ, జ్యోతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## హరిత తెలంగాణ కోసం మహా సంకల్పం -- భవిష్యత్ తరాలకు హరిత వారసత్వం అందించడమే లక్ష్యం

వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



పెనుబల్లి మండలం, రామచంద్రపురం, జూన్ 18:లోకల్ గైడ్ :పెనుబల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రపురం అటవీ ప్రాంతంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. అలాగే లంకపల్లి పాఠశాల విద్యార్థినిలతో కలిసి మొక్కలు నాటుతూ పచ్చదనం ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో మొక్కలు, చెట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భావితరాలకు మనం అందించే అత్యంత విలువైన సంపద పచ్చని చెట్లు, పరిశుభ్రమైన పర్యావరణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి వీ=ూ గారు,ంబఎ ఇన్స్పెక్టర్ గారు పాల్గొని మొక్కలు నాటారు..మరియు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు గారు,రామచంద్రపురం గ్రామ సర్పంచ్ ఎస్.కే. రిజ్వానా కరీముల్లా, లంకపల్లి సర్పంచ్ రాజా గారు, మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే అటవీ శాఖకు చెందిన సత్తుపల్లి సబ్ డీఎఫ్‌వో, ఎఫ్ఆర్‌వో మల్లయ్య గారు, ఎఫ్‌డీవో, డీఆర్‌వో, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు మరియు ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ విధానంలో తెలంగాణ కేబినెట్.

ఇకపై అంతా 'పేపర్‌లెస్సే.





హైదరాబాద్, జూన్ 18 (లోకల్ గైడ్ ):రాష్ట్ర పాలనలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్ర మంత్రిమండలి సమావేశాలను పూర్తిగా డిజిటల్ ('పేపర్‌లెస్) విధానంలో నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.మంత్రివర్గ సమావేశాలను "తెలంగాణ డిజిటల్ కేబినెట్" గా రూపాంతరం చేసేందుకు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులకు ప్రత్యేకంగా రూపొందించిన ట్యాబ్‌లను అందజేశారు.కేబినెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించిన డిజిటల్ విధానాన్ని ఐటీ శాఖ అధికారులు ప్రదర్శించారు. ఇకపై సమావేశాల్లో కాగితపు ఫైళ్లకు బదులుగా 'ఈ-బుక్' విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ సమావేశాల ఎజెండా, నోట్స్, నివేదికలు, ఇతర పత్రాలన్నీ డిజిటల్ రూపంలో మంత్రుల ట్యాబ్‌లలో అందుబాటులో ఉండనున్నాయి.ఈ విధానం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు పరిపాలనలో పారదర్శకత, వేగం పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే కాగితం వినియోగం తగ్గడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని అధికారులు పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\